విశాలాంధ్ర
కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు
మంగళవారం 05 ఆగస్టు 2025 8 పేజీలు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- సీపీఐ ఎన్టీఆర్ జిల్లా మహాసభలు విజయవంతం
- విశేషంగా ఆకట్టుకున్న కార్యకర్తలు ఎర్రకవాతు
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన రామకృష్ణ
- ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యం
- ఆ దిశగా నూతన కార్యదర్శి, కార్యవర్గం ఎన్నిక
- జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ నెల 1, 2 తేదీల్లో జగ్గయ్యపేటలో జరిగిన ఈ మహాసభల సందర్భంగా మొదటి రోజు ఉదయం 11 గంటలకు ఆర్టీసీ డిపో సెంటర్, పార్టీ కార్యాలయం నుండి బలుసుపాడు సెంటర్ వరకు కార్మిక, కర్షకులు, మహిళలు, రెడ్ షర్ట్ వాలంటీర్లతో, ఎర్ర కవాతుతో కూడిన మహా ప్రదర్శన పురప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం జరిగిన బహిరంగ సభకు రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. రెండవ రోజు సూర్యదేవర నాగేశ్వరరావు సభ ప్రాంగణంలో లంకా గోవిందరాజులు సభవేదికపై 5182 మంది పార్టీ సభ్యులు జిల్లా మాహాసభ 225 మంది ప్రతినిధులు, ఆహ్వానితులతో ప్రతినిధుల సభ నిర్వహించారు. ఈ ప్రతినిధుల సభకు కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని అనేక రాజకీయ, సామాజిక అంశాల మీద పార్టీ వాణిని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చేయాల్సిన పోరాటాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా ఈ సభలో చర్చ అనంతరం 65 మందితో నూతన కౌన్సిల్ ఏర్పడింది. 17 మందితో కార్యవర్గం, 7 కార్యదర్శివర్గం, జిల్లా కార్యదర్శిగా దోనేపూడి శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దోనేపూడి శంకర్, బుడ్డి రమేష్, జి.కోటేశ్వరరావు, తూము కృష్ణయ్య, చుండూరు వెంకట సుబ్బారావు, లంక దుర్గారావు మరియు జూనేబోయిన శ్రీనివాసరావులు కార్యదర్శివర్గంగా -మిగతా 2 లో ...

నేడు స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ధర్నా

జయప్రదం చేయండి : జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఈ నెల 5న తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సీపీఐ నగర సమితి సమావేశం గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో సోమవారం జరిగింది. నగర కమిటీ సభ్యులు మంగా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన సీపీఐ గుంటూరు నగర సమితి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, అధికంగా వస్తున్న కరెంటు చార్జీలను తగ్గించాలని ఈ నెల 5న రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా గుంటూరు నగరంలోని లిబర్టీ థియేటర్ ఎదురుగా ఉన్న విద్యుత్ కేంద్రం వద్ద జరగబోతున్న మహాధర్నాలో సీపీఐ శ్రేణులు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా 2022, 2023 సంవత్సరాల సర్ చార్జీలను, ట్రూఅప్ చార్జీలను, సర్దుబాటు చార్జీలను అన్యాయంగా వసూలు చేయడం వలన ప్రజలు అధిక విద్యుత్ బారాలతో అల్లాడిపోతున్నారన్నారు. చార్జీల పేరుతో సుమారు రూ.13 వేల కోట్లు రాష్ట్ర ప్రజల నుంచి వసూలు చేయడానికి సిద్ధమవుతుంటే ఈ ప్రభుత్వాలు ప్రజలను దోచుకోవడానికే తప్ప కాపాడడానికి కాదని స్పష్టం -మిగతా 2 లో ...

నవవధువు ఆత్మహత్య? 3

ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గానికి 59 నామినేషన్లు 6

ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సానుకూలత: మంత్రి కొండపల్లి

విశాలాంధ్ర-తుళ్లూరు : ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో సానుకూలత వ్యక్తమవుతోందని రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం మందడం శివారు గ్రామం తాళ్లాయపాలెంలో సోమవారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. మంత్రికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి సత్కరించారు. అనంతరం మంత్రి గ్రామంలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల స్పందన ఏ విధంగా ఉందో తెలుసుకోవాలన్న ఉద్దేశంతో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. గ్రామంలో 50 ఇళ్లకు వెళ్లడం జరిగిందని, కొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని చెప్పారు. రాజధాని నిర్మాణానికి భూములను త్యాగం చేసిన రైతులను కలవడం, వారితో మాట్లాడటం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. గత ప్రభుత్వ దుర్మార్గాలకు వెరవకుండా పోరాడి ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి తోడ్పాటునందించిన రైతులు అభినందనీయులని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిపాల విశిష్టతను చాటిచెప్పండి

విశాలాంధ్ర-విజయవాడ: పుట్టిన నాటి నుండి తల్లి పాలుఇవ్వడం బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం అని చనుబాలుకు అవసరమైన ఔషదం మరొకటి లేదనే విషయాన్ని ప్రజలలో అవగాహన కల్పించేలా వారోత్సవాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వారోత్సవాల పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టిన నాటి నుండే బిడ్డకు తల్లి చనుబాలును తప్పక అందించాలన్నారు. తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని రోగనిరోధక శక్తి అధికంగా ఉండే తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమన్నారు. తల్లిపాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించే వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. పాలు యివ్వటం వల్ల మహిళలలో సౌందర్యం తగ్గుతుందనే అపోహను తొలగించాలన్నారు.తల్లిపాలలో ఉండే పోషకాలు తల్లి బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందన్నారు. తల్లిపాలు విశిష్టతను చాటిచెప్పేందుకు వైద్యుల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో ర్యాలీలు, గృహ సందర్శనలు, గర్భిణీలకు సాముహిక సీమంతాలు, పోష్టికాహార పంపిణీ, ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ డిఆర్ఓ ఎం.లక్ష్మి నరసింహం, జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి ఎస్ కె రుక్సానా డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా సోమవారం నగరంలోని దాసరిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దోనేపూడి శంకర్ మహాసభలు వివరాలను వెల్లడించారు. జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులుగా దోనేపూడి శంకర్, బుడ్డి రమేష్, జి.కోటేశ్వరరావు, తూము కృష్ణయ్య, చుండూరు వెంకట సుబ్బారావు, లంక దుర్గారావు, జూనేబోయిన శ్రీనివాసరావు, పరుచూరి రాజేంద్రబాబు, వై.యలమందరావు, బుట్టి రాయప్ప, చిలుకూరి వెంకటేశ్వర రావు, పంచదార్ల దుర్గాంబ, షేక్ నాగుల్‌మీరా, ఎ.శివాజీ, నక్కా వీరభద్రరావు, లంకా గోవిందరాజులు, మేకల డేవిడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మహాసభల్లో పలు తీర్మానాలు ఆమోదం

బుడమేరు ముంపునకు శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేసి ఆపరేషన్ బుడమేరును తక్షణమే అమలుచేయాలి. పారిశ్రామికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్న జగ్గయ్యపేట ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించి నూతన పరిశ్రమల ఏర్పాట్లుకు ప్రభుత్వం తోడ్పాటును అందించి, తద్వారా జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచాలి. నందిగామ, మైలవరం నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ నిబంధలను తుంగలోతొక్కి నిర్వహిస్తున్న అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం మోపి పర్యావరణ పరిరక్షణకు మరియు కార్మికుల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ఎన్నో దశాబ్దాల నుంచి రైతాంగం ఎదురుచూస్తున్న పెండింగ్ ప్రాజెక్టులు అయిన వేదాద్రి, పోలంపల్లి, మున్నేరు ప్రాజెక్ట్, చింతలపూడి ఎత్తిపోతల పథకాల సాధనకై కృషి చేసి, జిల్లా ప్రజల తాగు, సాగునీటి కష్టాలను నివారణకై ఉద్యమించాలి. కట్టలేరువాగుపై వంతెన నిర్మాణానికై ఉద్యమించాలి. రానున్న విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో పార్టీ నిర్ణయాత్మక శక్తిగా ఎదగడానికి స్థానిక సమస్యలపై ఉద్యమించి ప్రజలకు మరింత చేరువకావాలి.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నాటికి జిల్లాలో ప్రతి గ్రామ, వార్డు, మండల, జడ్పీటీసీ స్థాయి వరకు పార్టీ మరియు ప్రజాసంఘాల పటిష్టానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి. ట్రూ అప్ చార్జీలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని రద్దు చేసే వరకు జరిగే ప్రజా ఉద్యమాలలో పార్టీ నాయకత్వం చురుకైన పాత్ర పోషించాలి. ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను లులు వంటి కార్పొరేట్లకు దారాదత్తం చేసే నిర్ణయాలను ప్రతిఘటించేందుకు పార్టీ శ్రేణులు ఉద్యమించాలి. సుదీర్ఘ కాలంగా పేదల సాగులో ఉన్న భూములకు పట్టాల కోసం ఉద్యమించాలని తీర్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బుడ్డి రమేష్, జి.కోటేశ్వరరావు, లంక దుర్గారావు, తూము కృష్ణయ్య, పంచదార్ల దుర్గాంబ, బుట్టి రాయప్ప, లంకా గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ధర్నా

అవుతుందన్నారు. నారా చంద్రబాబు నాయుడుకు విద్యుత్ ఉద్యమం రుచి తెలుసునని స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకుని విద్యుత్ భారాలను తగ్గించకపోతే మరోసారి విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ నగర సమితి సభ్యులు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయాలని, తద్వారానే ప్రజా సమస్యలు వెలికివస్తాయని వాటి పరిష్కార మార్గాలు అన్వేషిస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, నగర కమిటీ సభ్యులు దేవా నాయక్, చిన్నపోతుల విజయ్ కుమార్, చల్లా మరియదాసు, జంగాల చైతన్య, ధూపాటి వెంకటరత్నం, మహమ్మద్ జైద్, విరిగినేని వెంకటేశ్వర్లు, జి.సురేష్ బాబు, చల్లా చిన్న అంజనేయులు, నగర సమితి సభ్యులు జగన్నాథం, ఆకిటి రామచంద్రుడు, వలి, రాంప్రసాద్, బాబర్, చెవుల పున్నయ్య, రాగం నాగరాజు, తిరుమల, దాసు, సుశీల, తిరుపతమ్మ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : మచిలీపట్నం మండలం గోకవరం గ్రామంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 750 క్వింటాళ్ల నాణ్యమైన వేరుశనగ విత్తనాలను 12 గ్రామాల రైతులకు పంపిణీ చేశారు. ఒక్కో రైతుకు 60 కిలోల చొప్పున విత్తనాలు ఇవ్వగా మొత్తం 2,500 బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి కావలసిన విత్తనాలు ఉచితంగాను, సబ్సిడీ ధరలకు సరఫరా చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. పంటల సాగు కోసం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్‌తో పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. వ్యవసాయ సంయుక్త సంచాలకులు మాట్లాడుతూ ఈ విత్తనాల పంపిణీ ద్వారా రైతులకు అధిక దిగుబడులు పొందే అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు రమాదేవి, వ్యవసాయ అధికారులు రామ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వర రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యన్నారాయణ, లంకే శేషగిరి పాల్గొన్నారు.

నైట్ వాచ్‌మెన్లకు రూ.12 వేల వేతనం

- ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి : ప్రభుత్వ పాఠశాలలలో నైట్ వాచ్‌మెన్‌లుగా పని చేస్తున్న 5,333 మంది కార్మికులకు రూ.12 వేల చొప్పున వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి, సంచాలకులు దుర్గాభవానికి వినతిపత్రం అందజేశారు. దీనికి ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కార్యదర్శి బుచ్చిబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పాఠశాల వాచ్‌మెన్లు రాత్రిపూట పని చేస్తారని, సాయంత్రం నాలుగు గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు పాఠశాల వద్ద ఉండి పాఠశాలతో పాటు లోపలి అన్ని సామాగ్రికి కాపలాదారులుగా ఉంటారన్నారు. వారికి ఎలాంటి సౌకర్యం లేదని, రాత్రిపూట స్కూల్ ఆవరణలో గడ్డి మొక్కలు పెరిగిపోతున్నాయని, వారికి కనీసం అక్కడికి ఎవరు వస్తున్నారనేదీ తెలియడం లేదన్నారు. బుచ్చిబాబు మాట్లాడుతూ నైట్ వాచ్‌మెన్లపై రాజకీయ వేధింపులు ఆపాలని, వారికి పని భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పుల్లమ్మ, రాజా తదితరులు పాల్గొన్నారు.

'మిత్ర యాప్'పై అవగాహన ర్యాలీలు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రతినెల 5వ తేదీన అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) పై అవగాహన ర్యాలీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశం మందిరంలో సోమవారం డిజిటల్ సేవలలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) ప్రజల చేతిలో ప్రభుత్వం అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. -ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని, దీనిలో భాగంగా 26 శాఖలకు చెందిన 530 కు పైగా సేవలు ప్రతి పౌరునికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మనమిత్ర వాట్సాప్ 95523 00009 అనే నంబర్ పై అవగాహన కల్పించాలన్నారు. మనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ ఈ నెల 5వ తేదీ మంగళవారం నుండి ప్రతి నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ర్యాలీలను నిర్వహించాలని, ఒకవేళ ఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహించాలన్నారు. అవగాహన ర్యాలీలలో వీఆర్వోలు, విలేజ్ సర్వే అసిస్టెంట్లు, వార్డు రెవెన్యూ సెక్రటరీలు పాల్గొనాలని, అలాగే అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, ఫిషరీస్ అసిస్టెంట్లు వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతినెల 5వ తేదీ నిర్వహించే ర్యాలీలపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశా ఆదేశించారు. పోస్టర్ విడుదల కార్యక్రమములో గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి జ్యోతి, డీఆర్ డీఏ పీడీ ఏఎన్వి నాంచారరావు, ఉన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

విశాలాంధ్ర-గన్నవరం : ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలి అని ప్రజావేదిక నాయకులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, ఎం ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజావేదిక ఆధ్వర్యంలో సోమవారం బీబీగూడెం చిక్కవరం కొత్తగూడెం వీరపనేనిగూడెం తెంపల్లి గ్రామాల్లో ప్రైస్మార్ట్ మీటర్ల అవగాహనపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.32 వేల కోట్లు భారం వేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికలు హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగలకొట్టండి లోకేష్ కూటమి నేతలు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం మాటల్లో తప్పింది ప్రజలను నమ్మకద్రోహం చేసింది. స్మార్ట్ మీటర్లు ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై విద్యుత్ ఛార్జీలు భారాలు మోపిందని కూటమి ప్రభుత్వం ఆనాడు ఎన్నికల వాగ్దానంలో చేసిన చంద్రబాబునాయుడు మాట తప్పి ప్రజలపై స్మార్ట్ మీటర్లు రూపంలో భారాలు మోపేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. ఎం ఆంజనేయులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు పూనుకున్నాయని అదాని స్మార్ట్ మీటర్ రాష్ట్రంలో రెండు కోట్ల మంది వినియోగదారులపై భారాలు వేస్తున్నారని అన్నారు. ప్రైవేటు రంగానికి అప్పగించి ప్రభుత్వ రంగాన్ని నుంచి తప్పుకోవడమేనని అది పాలకులు గమనించాలని అన్నారు. రేపు జరిగే సబ్‌స్టేషన్ దగ్గర ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతక్కి రామ్మోహన్‌రావు, చాగంటి పార్టీ వెంకటేశ్వరరావు, ఏసుదాసు సీమోను, వీర జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు 147 వినతులు

నిర్ణీత గడువులోగా అర్జీలకు పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ

విశాలాంధ్ర -విజయవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అందే వినతులకు నిర్ణీత గొడవలోగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. తొలుత పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై శాఖల వారిగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో నమోదయ్యే అర్జీలు పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. పోలీస్ శాఖకు 23, విద్యాశాఖకు 21, ఎంఏయుడి14, పంచాయతీరాజ్ 11, వైద్య ఆరోగ్యశాఖ 9, ఏపీఎస్ డబ్ల్యూఆర్ఐఎస్ కు 4, ఏపీ సిపిడిసిఎల్ 3, డిజబుల్డ్ వెల్ఫేర్ 3, ఎంప్లాయిమెంట్ 3 జిఎస్‌డబ్ల్యూఎస్ 3 స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ 3 సివిల్ సప్లై 2, ఇరిగేషన్ 2 మార్కెటింగ్ 2, సోషల్ వెల్ఫేర్ 2, ట్రెజరీ 2 తో పాటు వ్యవసాయ, ఏపీఎస్ఆర్టీసీ, డిఆర్‌డిపి, మైనార్టీ వెల్ఫేర్, ఆర్ డబ్ల్యు ఎస్, పొల్యూషన్ కంట్రోల్, ఎస్ఇ పులిచింతల, సర్వే శాఖలకు ఒక్కొక్క అర్జీ నమోదు అయ్యాయని కలెక్టర్ డా.లక్ష్మీశ తెలిపారు. డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహ, డిఆర్‌డిఏ పిడి ఏ ఎన్ వి నాంచారరావు, జి. జ్యోతి ఉన్నారు.

కాంప్లెక్స్‌లకు మరుగుదొడ్డి ఖచ్చితంగా ఉండాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రతి కాంప్లెక్స్‌కి ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా బీసెంట్ రోడ్, ఏలూరు రోడ్, లెనిన్ సెంటర్, జింఖానా గ్రౌండ్, అల్లూరి సీతారామరాజు పార్క్, ప్రాంతాల్లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రతి కాంప్లెక్స్‌కి ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండేటట్లు అధికారులు నిర్ధారించాలని ఆదేశించారు. నగర పాలక సంస్థవైతే సరిపడా మరుగుదొడ్లు ఉండాలని, ప్రైవేట్ కాంప్లెక్స్ లైతే వారు కూడా ఖచ్చితంగా మరుగుదొడ్లు ఉండేలా చూడాలని లేని పక్షంలో నూతనంగా నిర్మించాలన్నారు. అధికారులు అన్ని కాంప్లెక్స్‌లు పరిశీలించి ప్రైవేట్ కాంప్లెక్స్‌లో మరుగుదొడ్లు లేకపోతే వారి ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయాలన్నారు. చీఫ్ ఇంజినీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి.సత్యకుమారి, యుసిడి పీవో పి.వెంకటనారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, ఈఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చేలతో ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్త నివ్వరాదని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అన్నారు. ప్రతివారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏడీజే సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తక్షణ పరిష్కారానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక దోహదం చేస్తుందన్నారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 17 ఫిర్యాదులు అందయాని అందులో పట్టణ ప్రణాళిక విభాగం-7, ఇంజనీరింగ్-3, రెవెన్యూ-1, ఎస్టేట్-4, హౌసింగ్-2 ఫిర్యాదులను అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానెర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజినీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, డిప్యూటీ కమిషనర్ జి.సృజన, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, పర్యవేక్షణ ఇంజనీర్లు పి.సత్యకుమారి, పి.సత్యనారాయణ, హార్టికల్చర్ డీడీ చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, బయాలజిస్ట్ కామేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్.సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'స్టీల్ స్లాగ్'తో రోడ్ల అభివృద్ధి: జనార్దన్ రెడ్డి

విశాలాంధ్ర-సచివాలయం: రాష్ట్రంలో రహదారుల మన్నికకు నూతన సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఉక్కు పరిశ్రమలో వ్యర్థ పదార్థాలైన స్టీల్ స్లాగ్, తారు మిశ్రమంతో సచివాలయం సమీపంలోని మందడం గ్రామంలో రహదారుల నిర్మాణ పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. గ్రామంలో పాడైన రహదారికి స్టీల్ స్లాగ్ మిశ్రమంతో ప్యాచ్‌వర్క్ వేశారు. చెత్త నుంచి సంపద సృష్టించాలనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జనార్దన్ రెడ్డి తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు దోహదమవుతుందని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందేలా, ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చేలా స్టీల్ స్లాగ్ విధానం ఉంటుందని మంత్రి వెల్లడించారు. ఉక్కు పరిశ్రమల నుంచి వచ్చే స్టీల్ స్లాగ్‌ను రహదారుల నిర్మాణం, మరమ్మతుల కోసం వాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు తెలిపారు.

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్

విశాలాంధ్ర-గుడివాడ : కృష్ణా జిల్లాలోని గుడివాడ డ్రైనేజీ శాఖ కార్యాలయంపై ఏసిబి అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ.ఈ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ గరికపాటి శ్రీనివాసరావును 30వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డీఎస్పీ బి.వి సుబ్బా రావు మాట్లాడుతూ ఎసిబి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గుడి వాడలో డ్రైనేజీ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిసెంటు గరికపాటి శ్రీనివాసరావు డ్రైనేజీ బిల్లు విషయంలో కాంట్రాక్టర్ రాజా నుండి 30వేలు డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఒక డ్రైనేజీ వర్కులో కాంట్రాక్టర్ డిపాజిట్ నిధులు విడుదల చేయడంలో జూనియర్ అసిస్టెంట్ 30వేల డిమాండ్ చేయడంతో ఎసిబికి పిర్యాదు చేయడం జరిగిందన్నారు. సోమవారం శ్రీనివాసరావు లంచం తీసుకుంటుండ గా పట్టుకున్నామన్నారు. కెమికల్ టెస్ట్‌లో పాజిటివ్ నిర్ధారణ అయినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎసిబి సిఐలు జివివి సత్యనారాయణ, ఎంవివిఎస్ నాగరాజు, ఎస్ఐ పూర్ణిమ పాల్గొన్నారు.

వాహనం ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల శివారు దొనబండ వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు.కంచికచర్ల ఎస్సై విశ్వనాథ్ తెలిపిన వివరాలు ప్రకారం విశాఖపట్నం జిల్లా ఏ కోటపాడు సమీపంలోని పొడుగుపాలెం కు చెందిన గొర్రె సన్నిబాబు (62) దొనబండ ప్రాంతంలో పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం ఉదయం దొనకొండ చెక్‌పోస్ట్ సమీపంలో రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో సన్నిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కంచికచర్ల ఎస్ఐ విశ్వనాథ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుతో చేతులు కలిపిన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అత్యంత విశ్వసనీయ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, దేశీయంగా అతి పెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుతో వ్యూహాత్మక కార్పొరేట్ ఏజెన్సీ భాగస్వామ్యం కుదుర్చుకుంది. '2047 నాటికి అందరికీ బీమా' కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పానికి దేశవ్యాప్తంగా బీమా సౌల్యాన్ని భాగస్వామ్య లక్ష్యం.

ఉయ్యూరులో నవవధువు ఆత్మహత్య?

విశాలాంధ్ర, తోట్లవల్లూరు/ ఉయ్యూరు : స్థానికంగా చైతన్య కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న ఓ నవవధువు ఆత్మహత్య సంచలనం అయింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉయ్యూరు ఆర్టీసీ బస్టాండ్ వెనుక నివాసం ఉంటున్న వర్రే శ్రీవిద్యను కంకిపాడు మండలం మండలం కుందేరు గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్‌కి ఇచ్చి నాలుగు నెలల క్రితం వివాహం చేశారు. అంగరంగ వైభవంగా అడిగిన కట్నకానుకలను ఇచ్చి వివాహం జరిపించారు. శ్రీ విద్య స్థానిక చైతన్య జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తుండగా, వరుణ్‌కుమార్ మండలంలోని కల్వపాముల సచివాలయంలో సర్వేయర్ గా పనిచేస్తున్నాడు. తొలుత కుందేరులోనే నివాసమున్న నూతన దంపతులు, కుటుంబ కలహాలు ఏర్పడటంతో నూతన దంపతులు ఉయ్యూరులోని బస్టాండ్ వెనుక ప్రాంతంలో ఇల్లు తీసుకొని నివాసం ఉంటున్నారు. మాజీ ప్రేయసిని మరువలేక నిత్యం తాగి వచ్చి శ్రీవిద్యను హింసించేవాడని, ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆషాఢ మాసానికి ఇంటికి వచ్చిన కుమార్తె నాలుగు రోజుల క్రితమే తిరిగి అత్తింటికి వెళ్లిందని, ఈరోజు ఆమె మరణ వార్త విని్సి వచ్చిందని తల్లిదండ్రులు కన్నీరు అవుతున్నారు. ఫ్యాన్ కు ఉరివేసుకుని ఉన్న కుమార్తెను చూసి లబోదిబోమన్నారు. ఆమె సూసైడ్‌నోట్‌ను వాట్సప్ ద్వారా అందుకున్న వారు అది చదివి తీవ్రంగా విలపిస్తున్నారు. జుట్టు పట్టుకుని నేలకేసి కొట్టి, వీపుపై పిడిగుద్దులు గుద్ది హింసిస్తున్నాడని, తల నేలకేసి కొట్టంతో టైల్స్ కూడా పగిలిపోయినాయని ఆ లేఖలో పేర్కొంది. ఈ బాధ భరించలేను, ఇంటికి వచ్చి మీకు భారం కాలేనంటూ, నాన్నంటే నాకు చాలా ప్రేమ అని ఆయన జాగ్రత్తగా చూడమ్మా అంటూ, రాసిన ఆమె ఈసారి రాఖీ పండక్కి నేను ఉండలేను తమ్ముడు అంటూ ఆ లేఖలో రాసింది. కాగా సంఘటన సమాచారం అందుకున్న ఉయ్యూరు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సెల్‌ఫోన్ చోరీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): రాయితో దాడి చేసి సెల్‌ఫోన్ అపహరించిన ఘటన సోమవారం విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కలకత్తాలకు బస్టాండ్ సమీపంలోని రైల్వే ట్రాక్ పై వెళ్తూ అక్కడే గుర్తు తెలియని ఇద్దరు దుండగులు రాయితో దాడి చేశారు. కృష్ణలంక పోలీసులు బాధితుడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యులు దేవుడితో సమానం : యార్లగడ్డ

విశాలాంధ్ర గన్నవరం : దైవం మనిషికి ప్రాణం పోస్తే ఆ వ్యక్తి ప్రాణం పోకుండా కాపాడి పునర్ జీవితాన్ని ఇచ్చే శక్తి వైద్యులకు మాత్రమే ఉందని, అందుకే మన సమాజంలో వైద్యులను దైవం భావిస్తారని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని చిన్నఅవుటపల్లి గ్రామంలో గల పిన్నమనేని సిద్దార్థ వైద్య కళాశాల ఆవరణలో వారం రోజులపాటు జరిగే ఆరోగ్య అవగాహన ప్రదర్శన ను సోమవారం ఉదయం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ వైద్యులు కేవలం డబ్బు సంపాదన కోసమే కాకుండా మానసిక తృప్తి కోసం పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఎంతోమంది వైద్యులు పేద రోగులకు ఉచితంగా వైద్య సాయం చేస్తూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. వైద్యులకు అనునిత్యం ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని వాటిని ధీటుగా ఎదుర్కొని రోగుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో వైద్యులు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కార్యదర్శి పొలదుగు లక్ష్మణరావు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ మేజర్ భీమేశ్వరరావు, డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాద నాగేశ్వరరావు, కోశాధికారి సూర్రెడ్డి వెంకటేశ్వరరావు, కళాశాల ఏవో అనిల్, దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామోజీరావు,తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

యింందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు నన్నాబత్తుని పవన్ తండ్రి: నన్నాబత్తుని సాయి ప్రసాద్, వయస్సు 47 డోర్ నెం.74-24-45, కాకతీయ బజార్, అశోక్ నగర్, విజయవాడ, యన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520007, (ఆధార్ నెం.8067 5111 2375) గారి సంజాయిషీ పొంది వారి తరఫున ఈ దిగువ ప్రకటన జారీ చేయడమైనది.

నా క్లయింటైన నన్నాబత్తుని పవన్ గారికి డి.16.04.2016వ తేదీన కొలగాని గోపయ్య గారి కుమారుడు బుచ్చయ్య వగైరాలు నుండి క్రయం పొంది శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం.2528/2016గూ రిజిస్ట్రరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, తాడిగడప మున్సిపాలిటి ఏరియాలో చేరిన కానూరు గ్రామం రీ.సర్వే నెం.165/2 రు దాఖలా వ.గ.193.6 లలో వడముర వైపున నాకు విక్రయించిన చ.గ.96.8ల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము అస్తియున్నూ....నా క్లయింటుకు సంక్రమించినదై తదాది నేటి వరకు అనుభవించుచున్న అస్తి పేపర్లను, లోన్ కొరకు యస్.బి.ఐ బ్యాంక్ కు వెళుతుండగా క్రీస్తులంక నుండి బెంజ్‌సర్కిల్ షాపులకు వెళ్ళుదారిలో పోయినవి సదరు అస్తి దస్తావేజులు కొరకు అతను వెతకగా సదరు అస్తి యొక్క ఒరిజినల్ దస్తావేజులు కనిపించలేదు. సదరు అస్తి యొక్క ఒరిజినల్ దస్తావేజులు పోయినవి ఎంత వెతికినను కనిపించలేదని తెలియపర్చడం అయినది. సదరు దస్తావేజు నెం.2528/2016 రు ఎవరికైనా దొరికినచో సదరు దస్తావేజుని ఏ రకమైన దుర్వినియోగము చేసినను లేదా సదరు దస్తావేజుపై ఏ రకమైన కార్యకలాపములు చేసినను అవి చెల్లనేరవని మరియు అటువంటి కార్యకలాపములు నా క్లయింట్ ను బైండ్ చేయజాలవని యిందుమూలముగా తెలియజేయడమైనది. సదరు దస్తావేజులు దొరికిన వారు పైన తెలిపిన నా క్లయింట్ యొక్క అడ్రస్ కు అందజేయగలరు. యిది నా క్లయింట్ యొక్క సంజాయిషీ పొంది జారీచేయుచున్న పేపర్ ప్రకటన.

ఇట్లు
కొంగర సాయి
అడ్వకేట్ అండ్ నోటరీ
బెంజి సర్కిల్, విజయవాడ-10
సెల్: 94400 30039

In The Court Of The III Addl Civil Judge (Senior Division) at Vijayawada

O.S. No. 53/2024

Between :
Pusuluri Vara Prasada Rao ... Plaintiff
And
Kadiyala Lakshmi Kumari
W/o Bandi Satyanarayana, R/o D.No. 7-88, Prathibha Public School Road, Prasadampadu (V) Vijayawada Rural Mandal, Krishna Dist., ... Defendant

పై నెంబరు దావాను, వాది, ప్రతివాది పై ప్రాంశరి నోటు బాకీ రాబట్టుకొనే నిమిత్తం దాఖలు చేసుకొనియున్నారు. సదరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనని కారణంగా, కోర్టువారు ఈ పబ్లికేషన్ ఆర్డర్ చేయుచూ ది. 22-08-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు ప్రతివాది స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం చబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

Allu Krishna Kishore
Advocate for Plaintiff
Vijayawada-2, Cell : 9440174040

విజయవాడ : 04-08-2025

ప్రకటన

నా క్లయింటున్ను, గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, తాడేపల్లి మండలం, నవోదయ కాలనీ, ఫ్లాట్ నెం. 302, గౌతం టవర్స్, డోర్ నెం. 12-450, బ్లాక్ -3 రు కాపురస్థురాలు యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి గారి భార్య యర్రంరెడ్డి సావిత్రి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి పూర్తి హక్కుదారులై యున్నారు. సదరు ఆస్తికి చెందిన పటమట సబ్- రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు నెం. 3631/2008 ను పోగొట్టుకొని యున్నారు. కావున నా క్లయింటు పేరున ఉన్న ఒరిజినల్ రిజిస్టర్డ్ దస్తావేజు ఎవరికైననూ లభించినచో నా క్లయింటుకు గానీ, మాకు గానీ అందజేయగలరు. ఎవరైననూ అందజేసినచో తగిన పారితోషికం అందజేయబడును.

షెడ్యూలు : యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ, పటమట సబ్-రిజిస్ట్రార్ వారి యిలాకా రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం. 3631/2008, య 0.72 సెంట్లులో ఆర్ సి సి బిల్డింగ్ నకు హద్దులు. తూర్పు: ఫ్లాట్ నెం. 30, దక్షిణం: ఫ్లాట్ నెం. 39, పడమర: వి.ఎం.సి రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 41. ఈ హద్దుల మధ్య య. 0.72 సెంట్లులో గల ఆర్.సి.సి డాబా ఇల్లు దానికి అమర్చిన యావత్తు కలప, కరెంటు వగైరాలు. ఇట్లు

వాకా వరలక్ష్మి, అడ్వకేటు
డోరు నెం. 6-7-11/3బి, మహిత పబ్లిక్ స్కూల్ ఎదురుగా, బాలాజీ నగర్, కృష్ణలంక, విజయవాడ-13. సెల్ నెం. 7075582150

In The Court Of The III Addl Civil Judge (Senior Division) at Vijayawada

I.A. 39/2024 in O.S. No. 53/2024

Between :
Pusuluri Vara Prasada Rao ... Petitioner/ Plaintiff
And
Kadiyala Lakshmi Kumari
W/o Bandi Satyanarayana, R/o D.No. 7-88, Prathibha Public School Road, Prasadampadu (V) Vijayawada Rural Mandal, Krishna Dist., ... Respondant/ Defendant

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంటుకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనని కారణంగా కోర్టువారు ఈ పబ్లికేషన్ ఆర్డర్ చేయుచూ ది. 22-08-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు రెస్పాండెంటు స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కొనవలెను.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

Allu Krishna Kishore
Advocate for Petitioner/ Plaintiff
Suryaraopet, Vijayawada-2,
Cell : 9440174040

విజయవాడ : 04-08-2025

స్మార్ట్ మీటర్లు తక్షణమే నిలిపి వేయాలి

విశాలాంధ్ర-తిరువూరు: స్మార్ట్ మీటర్లు ఏర్పాటు తక్షణమే నిలిపివేయాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, పార్టీల ఆధ్వర్యంలో జంట సినిమా సెంటర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, మేకల నాగేంద్ర ప్రసాద్, పల్లెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు మంత్రి నారా లోకేష్ స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని నేడు అదే ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించడం చాలా దుర్మార్గమైన చర్యని, అంతేకాకుండా గతంలో బాదుడే బాదుడు పేరుతో ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చెప్పి అధికారంలోకి వచ్చి నేడు ట్రూ ఆప్ చార్జీలు, సంకాల పేరుతో ప్రజలపై మరో రూ.1150 కోట్లను ప్రజలపై మోపిందని వారు అన్నారు. అంతేకాకుండా స్మార్ట్ మీటర్ల వలన పీక్ స్టేజ్ ఒక విధమైన చార్జీలు వసూలు చేస్తారని అంతేకాకుండా మీటర్ రేటు రూ.8 వేల నుండి రూ.13 వేల వరకు వాయిదా పద్ధతిలో ప్రతి నెల చెల్లించాల్సి ఉంటుందని, ఇక ప్రజలకు భారమని సెల్ ఫోన్ లాగా రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని దీన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని, ప్రజలు తమ ఇళ్లకు వచ్చినప్పుడు అదాని కంపెనీ వ్యక్తులు మీటర్లు బిగించడానికి వస్తున్నారని ప్రతి ఒక్కరూ తిరస్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సుభాని, సీపీఎం నాయ కులు భద్రం, వెంకటేశ్వర్రావు, ఆకుల రవి, ఎం చింతయ్య, పంతంగి శ్రీనివాసరావు, ఇశ్రాయేలు, ఎం తిరుపతిరావు షేక్ ఇబ్రహీం, కే వెంకటరత్నం, కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ బాబు, జీడిమళ్ళ బాలు, గంధం శ్రీనివాసరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్టు మీటర్లకు వ్యతిరేకంగా నేడు ధర్నా

విశాలాంధ్ర-గుడివాడ : నేడు స్మార్టు మీటర్లు వ్యతిరేకిస్తు జరిగే ధర్నాను విజయ వంతం చేయాలని వామపక్ష నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్‌సిపి రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేదిన స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద వామక్షాలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో జరిగే ధర్నాను విజయ వంతం చేయాలన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల ప్రజలపై భారం పడుతుందన్నారు. ఈ ధర్నాను ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు లంకా సురేంద్ర, రజనీ, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

విశాలాంధ్ర-కూచిపూడి : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని మొవ్వ సిడిపిఓ ఎస్. ప్రసన్నవిశ్వనాథ్ పేర్కొన్నారు. తల్లిపాల వారో త్సవాలలో భాగంగా నాల్గవ రోజైన సోమవారం మొవ్వ మండలం లోని నిడుమోలు సెక్టార్ పరిధిలోని అయ్యంకి పంచాయితీలోని 3, కూచిపూడి సెక్టార్ పరిధిలోని భట్లపెనుమర్రు పంచాయతీలోని నాలుగుఅంగన్వాడీ కేంద్రాల కార్యకర్తల పర్యవేక్షణలో తల్లులకు, గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న సిడిపిఓ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు అరగంటలో ముర్రుపాలు పట్టించాలని, తల్లిపాల ద్వారానే శిశువు ఆరోగ్యంగా ఉంటారనితెలిపారు. మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని మొవ్వ అంగనవాడి కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జెడ్పీటీసీ రాజుల పాటి పార్వతి సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం ఏఓ జొన్నలగడ్డ హనుమకుమార్, వైద్య నిపుణులు డాక్టర్ లిల్లీ పాల్,సెక్టార్ సూప ర్వైజర్స్ వి.రత్నమాల (నిడుమోలు), ఏఎస్ కళ్యాణి (కూచిపూడి) అంగన్వాడీ కార్యకర్తలు, పీ. హెచ్.సి. సిబ్బంది పాల్గొన్నారు.

పెదపారుపూడిలో...

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు మండలంలో అన్ని అంగనవాడి కేంద్రాలలో ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరుగుతున్నాయని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండల సూపర్వైజర్ ఎం శివ నాగమణి సోమవారం అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ 5వ అంగనవాడి కేంద్రంలో సర్పంచ్ అప్పిగట్ల ఆశాజ్యోతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రైల్వే ఏజీఎంగా సత్య ప్రకాష్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ (ఏ.జి.ఎం) గా బాధ్యతలు స్వీకరించిన సత్య ప్రకాష్(ఐ.ఆర్.ఎస్.ఈ) సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకు ముందు దక్షిణమధ్య రైల్వేలో చీఫ్ అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ (కన్స్ట్రక్షన్)గా పనిచేశారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ.ఐ.టి) ఢిల్లీ నుండి సివిల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీని కలిగి ఉన్నారు. సత్య ప్రకాష్ భారతీయ రైల్వేలలో 35 సంవత్సరాల విశిష్ట సేవలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. అలహాబాద్‌లోని సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్‌లో ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నప్పుడు ప్రతిష్టాత్మక రైల్వే మంత్రి అవార్డు లభించింది.ఆయనకు గిర్డర్ వంతెనలపై లాంగ్ వెల్డెడ్ రైల్స్ పై మూడు సాంకేతిక పత్రాలను ప్రచురించారు.

శిశువు మేధస్సుకు తల్లిపాలే శ్రేయస్కరం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- తల్లిపాలు శిశువు మేధాశక్తిని పెంచుతుందని ఐసీడీఎస్ బంటుమిల్లి ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అన్నా ర .మండల పరిధిలోని మల్లంపూడి గ్రామ రెండవ అంగన్వాడీ కేంద్రం నందు కేంద్రలలో నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సోమవారం నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తల్లిపాల గురించి ప్రతి మహిళకు అర్థమయ్యేలా వివరించాలని అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం సముద్రవేణి మాట్లడుతూ తల్లిపాలు శిశువును న్యూమోనియా మరియు అతిసారవ్యాధి నుంచి కాపాటుతుందన్నారు. తల్లిపాలు పిల్లల మేధస్సును మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు. తల్లిపాలు అధిక రక్త పోటు ,మధుమేహం ,స్థూలకాయం వచ్చే అవకాశాలను తగ్గిస్తుందన్నారు .తల్లిపాలు ఇచ్చే వారిలో రొమ్ము ,గర్భాశయం ,అండాశయ లకు కేన్సర్ ప్రమాదాలు సోకవన్నారు .తల్లిపాలు ఇవ్వడంవల్ల అదనపు బరువు తగ్గడానికి ఉపయోగపడుతుందన్నారు .మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారమని వివరించారు .ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మీ ,అంగన్వాడి కార్యకర్తలు కె శ్రీదేవి ,ఎ నాగదుర్గా ,జె ఉషారాణి ,ఎన్ కృష్ణకుమారి ,గర్భిణిలు ,బాలింతలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో రైతులకు యూరియా కష్టాలు

విశాలాంధ్ర-కూచిపూడి : యూరియా కొరతను నివారించి రైతులకు ఇబ్బం దులు లేకుండా చూడాలని మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. మొవ్వ తహసీల్దార్ కార్యాలయం లో సోమవారం తహసిల్దార్ కే మస్తాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులకు యూరియా ఎక్కువగా అవసరం ఉందని, రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా లేకపోవటం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరత లేకుండా చూడాలని కోరుతూ వినతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి రాఘవరావు, నాయకులు మండా శ్రీనివాసరెడ్డి, గోగినేని పెరుమాళ్ళు, చిమట రాఘవేంద్రరావు ఏనుగు మోహనరావు, నాయకులు కార్యకర్తలు.

ఏక పక్ష వైఖరికి వ్యతిరేకంగా దీక్షలు

విశాలాంధ్ర - గుడివాడ : ఆర్‌టిసి డిపో మేనేజర్ ఏక పక్ష వైఖరి, కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ఆర్‌టిసి ఎంప్లాయిస్, నేషనల్ మజ్దూర్ యూనియన్ అధ్వర్యంలో రిలే నిరహరదీక్షలు నిర్వహించారు. సోమవారం స్థానిక ఆర్‌టిసి డిపో ఎదురుగా ఏపిపిటిడి జాయింట్ యాక్షన్ కమిటి అధ్వర్యంలో డిపో మేనేజర్ ఏక పక్ష సాధింపు చర్యలకు రిలే నిర్వహార దీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటి సభ్యులు కెఎస్ రావు, జెఎల్ఎన్‌వి మూర్తి, కెవి సుబ్బారావు, కెవి సాయి, ఎన్ఎల్ రావులు మాట్లాడుతూ ఆర్‌టిసి డిపో మేనేజర్ ఏక పక్ష వైఖరి, కక్ష సాధింపు చర్యల వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. ఎడిసిలను తగ్గించి పనిభారాన్ని తగ్గించాలన్నారు. అక్రమ ఛార్జిషీట్లు, పనిష్మెంట్లు రద్దు చేమాలన్నారు. పల్లే వెలుగు బస్సులకు మిడిల్, సింగిల్ డోర్ ఏర్పాటు చేయలని, ఉద్యోగులు సిక్ చేసిన కాలానికి వేతనం ఇవ్వాలని, వెహికిల్ కండిషన్ మెరుగు పరచాలని, గ్యారేజి కార్మికులకు సరియైన టూల్స్, స్పేర్స్ సప్లై చేయాలని, ఇంద్ర ఏసి బస్సులలో పై నుండి వచ్చే వర్షపు నీరు అరికట్టే విధంగా బాగు చేయించలని, తదితర సమస్యలను పరిష్కరించి, డిపో మేనేజర్ కార్మికులు ఎంటు వంటి ఇబ్బందులు పడకుండ చూడలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్ర తరం చేస్తామన్నారు. ఈ దీక్షలలో బాలాజీ, సోములు, ఎజెవి కుమార్, జె.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పెదన మండల ఎంఈఓ-1గా ఎన్. సలోమి

విశాలాంధ్ర-పెదన : పెదన మండల ఎంఈఓ-1గా మచిలీ పట్నంలోని రాంజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎన్.సలోమి బాధ్యతలు చేపట్టారు. గవర్నమెంట్ మేనేజ్మెంట్ ప్రధానోపాధ్యాయులను ఖాళీగా ఉన్న మండల విద్యాశాఖ అధికారి -1 పోస్టులు ఇన్చార్జి ఎంఈఓ లుగా భర్తీ చేస్తున్న నేపథ్యంలో జోన్-2 కాకినాడ ఆర్జెడి శ్రీమతి జి నాగమణి ఉత్తర్వుల మేరకు సోమ వారం మండల విద్యాశాఖ అధికారి -1 గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెకు ఎంఈఓ -2 వై వి హరనాథ్, మరియు కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.

పనిచేయని ఫోన్లు రద్దు చేయాలి

విశాలాంధ్ర, కూచిపూడి : అంగన్వాడీ కార్యకర్తలకు నాణ్యమైన ఫోన్లు ఇవ్వాలని, పనిచేయని ఫోన్ రద్దు చేసి తీసుకోవాలనిడిమాండ్ చేస్తూ అంగన్వాడీ కార్యకర్తలు సోమవారం సాయంత్రం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు సిడిపిఓ ఎస్ ప్రసన్న విశ్వనాధ్ దృష్టికి తమ సమస్యలను విన్నవించగాదీనిపై ఏ విధమైన సమాచారం రాలేదని అయితే అధికా రులు దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చినట్టు సమాచారం.

ఘనంగా దేవాలయాల ప్రతిష్టాపన

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట ద్వారకానగర్‌లో నూతనంగా నిర్మించిన నాగేంద్రస్వామి, అంకమ్మతల్లి దేవాలయాల ప్రతిష్టాపన ఉత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో మాజీ సర్పంచి నెక్కలపు నాగమణి, శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావుతో సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వేలసంఖ్యలో భక్తులు హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి కుక్కడపు ప్రసాదరావు, అలివేలు మంగతాయారు దంపతుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

పోలింగ్‌పై అవగాహన

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట సెయింట్‌థెరిస్సా బాలికోన్నత పాఠశాలలో సోమవారం పోలింగ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ అధికారులు, ఓటర్లు, భద్రతా సిబ్బందిగా కొందరు విద్యార్థులే పాత్రలు పోషించి, మాక్ పోలింగ్ ప్రక్రియ చేశారు. ఎన్నికల విధులు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

నిరంతరం నేర్చుకోవాలనే తపన ఉండాలి

విజ్ఞాన్స్ లారా బీటెక్ మొదటి సంవత్సర తరగతుల ప్రారంభోత్సవంలో లావు రత్తయ్య

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విద్యార్థుల జీవితాల్లో సంతోషం, బాధ, కష్టాలు, నష్టాలు, ఒడిదొడుకులు అన్నీ ఉండాలని... అప్పుడే వారు ఉన్నతంగా ఎదుగుతారని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువు, అభివృద్ధి అనేది సంతోషంగా జరగాల్సిన ప్రక్రియని అన్నారు. విద్యార్థులకు నిరంతరం నేర్చుకోవాలనే తపన ఉండాలన్నారు. విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పంచ సూత్రాలు (ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్లానింగ్, ట్రైనింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్, కౌన్సిలింగ్ సిస్టమ్, సీఆర్‌టీ తరగతులు, బోధన పద్ధతి) వల్లే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిజికల్ ఫిట్‌నెస్‌కు క్రెడిట్స్‌ను అందిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులందరూ చదువులో మాత్రమే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటేనే మంచి ప్రొఫైల్ డెవలప్ అవుతుందని వారిలో కమ్యూనికేషన్, టీమ్ స్పిరిట్ పెంచడానికి కళాశాలలో ఎప్పుడూ ఏదో ఒక ఈవెంట్స్‌ను నిర్వహిస్తామని తెలియజేసారు. యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి మాట్లాడుతూ తమ కళాశాలలో కౌన్సిలింగ్ సిస్టం ద్వారా ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడిని నియమిస్తామని చెప్పారు. దీని ద్వారా విద్యార్థులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి అభ్యున్నతికి, పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడుతామన్నారు. అనంతరం మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండు వారాల పాటు ప్రత్యేకంగా నిర్వహించే ఇండక్షన్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: కొత్తపేటలో డ్రైనేజి సమ స్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అడిషనల్ కమిషనర్ శకుంతలకు వినతిపత్రా న్ని సీపీఐ నాయకులు అందజేశారు. వారు మాట్లాడుతూ కొత్తపేటలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా లేనందువలన రోడ్లపైకి నీరు చేరడం వల్ల ఇబ్బందికరంగా మారిందని వారు అన్నారు. డ్రైనేజ్ కాలవల్లో చెత్తాచెదారం చేరడం వలన నీరు పారుదల లేక రోడ్లపైకి నీరు వస్తుందని వారు తెలిపారు. డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని వారు అడిషనల్ కమిషనర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె సాను కూలంగా స్పందిస్తూ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి తెలియజేశారు.

వినతిపత్రాన్ని అందజేసిన వారిలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, రత్నాల చెరువు శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, వల్లభాపురం నాగేశ్వరరావు, ఎస్‌కే సుభాని తదితరులు అందజేశారు.

వికలాంగుని పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు

విశాలాంధ్ర-దుగ్గిరాల: స్థానిక యాదవపాలెంకు చెందిన పెన్షన్ దారుడు ఎద్దు సుబ్రహ్మణ్యంకు అంగవైకల్య పెన్షన్ రూ.6వేలు ప్రతి నెల అందుతుండేవి. అంగవైకల్య వెరిఫికేషన్‌కు వీరిని తెనాలి గవర్నమెంట్ హాస్పటల్‌కు వెళ్లమని గతంలో అధికారులు తెలియజేయగా ఆయన శారీరక,ఆరోగ్యరీత్యా వెళ్లలేదు. దీంతో ఆగస్టు పెన్షను ఆగిపోయింది, ఈ విషయాన్ని స్థానిక తెలుగుదేశం నాయకులకు తెలపగా వారు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి ఆదేశాలతో పంచాయతీ సెక్రెటరీ వివేకానంద, ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు సహకారంతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి నిబంధనలు పూర్తి చేసి మళ్లీ అతనికి పెన్షన్ వచ్చేటట్లు కృషి చేశారు. సంబంధిత ఉద్యోగి ద్వారా మంగళగిరి నియోజకవర్గ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు టిఎన్ఎస్ వల్లూరు నరసింహారావు, దుగ్గిరాల తెలుగుదేశం పార్టీ నాయకులు పర్వతనేని హర్షవర్ధన్, నక్కా చిరంజీవి, బొజ్జ బాలు యాదవ్ వారి స్వగృహంలో పెన్షన్ నగదును అతనికి అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరపాలక సంస్థ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతోపాటు నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ, నల్లకుంట, ఎన్జీఓ కాలనీ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను, చుట్టగుంట జంక్షన్ వద్ద రోడ్, డ్రైన్ ఆక్రమణలను కమిషనర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏఈల వారీగా రోడ్లపై ప్యాచ్ వర్క్‌లను చేపట్టాలని, హౌసింగ్ బోర్డ్ కాలనీ మామిడి గార్డెన్స్ దగ్గర ఔట్ ఫాల్ డ్రైన్‌పై నూతన కల్వర్ట్ నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డీఈఈని ఆదేశించారు. ఏఈల పరిధిలో ప్రతి రోజు త్రాగునీటి సరఫరా జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా శ్యాంపిల్స్ తీసి ప్రత్యేకంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం చుట్టగుంట సెంటర్‌లో రోడ్, డ్రైన్ ఆక్రమణలు పరిశీలించి, రెండు రోజుల్లో ఆక్రమణలు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఆక్రమణల వలన ట్రాఫిక్ సమస్యతో పాటు డ్రైన్లలో మురుగుపారుదలకు అడ్డుగా ఉంటుందన్నారు. ఆక్రమణలను ఎట్టి పరిస్తితుల్లో ఉపేక్షించవద్దని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశారు. పర్యటనలో డీఈఈ వెంకటరమణ, ఎస్ఎస్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-మంగళగిరి : మద్యం మత్తులో రోడ్లపై దురుసుగా ప్రవ ర్తించిన కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. చిన్నకాకాని గ్రామంలో గల ఎన్నారై వైద్యశాల వెనకాల చెట్ల పొదల్లో బహిరంగ మద్యపానం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, న్యాయస్థానానికి హాజరుపరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బహిరంగ మద్యపానం వల్ల రైతులకు, పాదచారులకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం మత్తులోనే చాలా నేరాలు జరుగుతున్నాయని, యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఆయన సూచించారు.

రూ.30 లక్షలతో నిర్మించిన శ్మశాన వాటిక ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : గైరుబోయిన సాంబశివరావు కుమారులు గైరుబోయిన వాసు, వేణుబాబులు సొంత నిధులు రూ.30 లక్షలతో నవులూరు గ్రామంలో నిర్మించిన హిందూ స్మశాన వాటికను సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ స్మశాన వాటికను పార్కులాగా నిర్మించటం ఎంతో అభినందనీయమని అన్నారు. మంగళగిరిని మోడల్ మంగళగిరిగా అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ మాట్లాడుతూ గైరుబోయిన వాసు, వేణుబాబులు వారి తండ్రి సాంబశివరావు జ్ఞాపకార్థం హిందూ స్మశాన వాటికను నిర్మించడం ఎంతో అభినందనీయమని అన్నారు. గైరుబోయిన వాసు, గైరుబోయిన వేణుబాబులు మాట్లాడుతూ మా తండ్రి సాంబశివరావు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకున్నారని, ఆయన పేరు గ్రామస్తులందరికి గుర్తు ఉండే విధంగా చేయాలని ఉద్దేశంతో ఈ స్మశాన వాటికను సుందరంగా నిర్మించాలని లక్ష్యంతో మా నిధులు రూ.30 లక్షలు, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ సహకారం రూ.7.50 లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం స్మశాన వాటిక తాళాలను గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ తోట పార్థసారథి, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్ కుమార్, పళ్ళబోతుల శ్రీనివాసరావు, ఆకుల ఉమామహేశ్వరరావు, మర్రి ఏసుబాబు, రుద్రు కోటేశ్వరరావు, మల్లవరపు వెంకట్, కొల్లి వెంకటరావు, తోట శ్రీనుబాబు, తెల్లమేకల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చినకాకానిలో పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-మంగళగిరి : రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని చినకాకాని శివారులో ఒక రేకుల షెడ్‌లో పేకాట ఆడు తున్న ఆరుగురిని పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ.20,720 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలిపారు. పేకాట, కోడి పందాలు సహా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పీఎస్ఐ సత్యనారాయణ, హెచ్‌సీలు శ్యామ్, రామలింగేశ్వరరావు, మణి కుమార్, పీసీలు రాము, రవి పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో నవులూరు గ్రామంలోని టిడ్కో గృహ సముదాయాల వద్ద దివిస్ లాబరేటరీ వారి సౌజన్యంతో సుజలా సేఫ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, టీడీపీ మండల అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిరణ్ చంద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధికరమైన వాటర్‌ను అందించేందుకు ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌ను దివిస్ లాబరేటరీ ద్వారా ఏర్పాటు చేశారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనే ధ్యేయంగా ఈ నెల 6వ తేదిన మంగళగిరి వీటీజేఎం అండ్ ఐవీ టీఆర్ డిగ్రీ కళాశాలలో మంత్రి నారా లోకేస్ జాబ్ మేళా నిర్వహిస్తున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో చర్చిస్తూ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు విదేశాలలో పర్యటించి పరిశ్రమలను తీసుకువస్తున్నారన్నారు. మండల టీడీపీ అధ్యక్షులు పల్లపోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మంత్రి లోకేష్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టారని చెప్పారు. ఇప్పటికే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ తోట పార్ధ సారథి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్, సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, మర్రి ఏసుబాబు, రుద్ర కోటేశ్వరరావు, యాదవ కార్పొరే షన్ డైరెక్టర్ భాస్కరరావు, కొల్లి వెంకటరావు, తోట శీను బాబు, బత్తుల నాగరాజు, రుద్రూర్ రాజేష్, తోట గోపి తదితరులు పాల్గొన్నారు.

తూర్పు ఎమ్మెల్యేపై దుష్ప్రచారానికి కుట్ర

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఎదుగుదలను ఓర్వలేని కొన్ని శక్తులు ఆయనపై అసత్య ప్రచారానికి పాల్పడుతున్నాయని టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నసీర్‌పై ప్రజల్లో అపోహలు కలిగించడం, రాజకీయంగా కల్లోలం సృష్టించడమే లక్ష్యంగా కొన్ని వర్గాలు ఫేక్ వీడియోలను రూపొందించి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయన్నారు. నసీర్ అహ్మద్ ప్రజల మనసుల్లో నిలిచేలా ప్రజాసేవ చేస్తున్నారని, అటువంటి సమయంలో ఆయనపై ఎలాగైనా మచ్చ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తక్కువ కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని సంపాదించి రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సభ్యునిగా, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్‌గా, తాజాగా అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్‌గా నియమితులై రాష్ట్ర స్థాయిలో సానుకూల గుర్తింపు పొందడం కొంతమందిని అసహనానికి గురిచేసిందని అన్నారు. కారకులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అవాస్తవాలను నమ్మవద్దని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

సుఖీభవ రాని రైతులు అర్జీలు ఇవ్వండి

విశాలాంధ్ర-యడ్లపాడు : మండల పరిధిలో పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం నిధులు జమ కాని రైతులు తమ అర్జీలను ఇవ్వవలసిందిగా యడ్ల పాడు తహశీల్దార్ విజయశ్రీ కోరారు. సోమవారం కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వెబ్ ల్యాండ్‌లో రైతుల వివరాలు తప్పుగా నమోదు కావడం వలన కొందరికి నిధులు జమ కాలేదన్నారు. రైతులు తమ ఆధార్ కార్డు, అడంగల్, 1బి, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లకు ఇచ్చి నమోదు చేయించుకున్న తదుపరి నిధులు వారి అకౌంట్లోకి జమ అవుతాయని వివరించారు. అర్జీలను త్వరితంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

సర్వేలను సకాలంలో పూర్తి చేయాలి

విశాలాంధ్ర-సూజెండ్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి ఆయా శాఖలపై సమీక్ష నిర్వహించారు. గ్రామ సచివాలయాలలో నిర్వహించే పీ4, స్వమిత్వ, సిటిజన్ ఫీడ్ బ్యాక్ తదితర సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-వినుకొండ: కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు వినుకొండ పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలపై సోమవారం తహశీల్దార్ సురేష్ నాయక్, మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటం, నాణ్యతలేని ఎరువుల విక్రయాలను నివారించడమే ఈ తనిఖీల ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. తనిఖీల్లో భాగంగా, దుకాణాల లైసెన్సులు సక్రమంగా ఉన్నాయో లేదో అధికారులు పరిశీలించారు. అలాగే దుకాణాల్లో నిల్వ ఉన్న ఎరువుల స్టాక్‌కు సంబంధించిన రిజిస్టర్లను, వాటి ధరల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎరువుల ధరలను ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారం విక్రయిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. అధిక ధరలకు ఎరువులను విక్రయించడం, నాణ్యతలేని ఉత్పత్తులను అమ్మడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ఎరువుల దుకాణదారులు నిబంధనలను పాటించాలని అధికారులు హెచ్చరించారు.

రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించాలి

విశాలాంధ్ర-మాచర్ల : ప్రాణాంతకమైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పట్టణ న్యాయవాదుల గుమ్మస్తాల సంఘం అధ్యక్షులు మన్నెం పాండురంగారావు సోమవారం తహశీల్దార్ బి.కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం పాండురంగారావు విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైందని, సీజన్‌లో దోమలు ప్రబలి విషజ్వరాలు సోకే అవకాశాలున్నాయన్నారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న తినుబండారాల బండ్లతోపాటు రెస్టారెంట్లపై తనిఖీలు నిర్వహించాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రధాన డ్రైనేజీన కొమ్మాళ్ళ కాలువ పలుచోట్ల దుర్గంధంగా మారిందని, ఆ ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆన్ కాల్ డ్రైవర్లకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ఆన్ కాల్ డ్రైవర్లుగా పనిచేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని డిపో మేనేజర్ జే. నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 8 వ తరగతి చదివి హెవీ వెహికల్ లైసెన్స్ ఏడాది గడిచి ఉండాలని కోరారు. సంస్థ నిబంధన ప్రకారం డ్రైవింగ్ చేసిన యెడల వారికి ప్రతి దినము రూ.800లు జీతం ఇవ్వబడుతుందన్నారు. అర్హతలు ఉన్న వారు 99592 25431 ఫోన్ నంబరుకు ఫోను చేసి వివరాలు తెలుసుకుని హాజరు కావాలని కోరారు.

సీపీఐ జిల్లా మహాసభలకు తరలివెళదాం

విశాలాంధ్ర-అమరావతి : ప్రజా అభ్యున్నతి కోసం నిరంతరం పరితపిస్తూ పేదల పక్షపాతిగా చరిత్ర కెక్కిన భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా 2వ మహాసభలు విజయవంతం చేసేందుకు ఈ ప్రాంతం నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలను తరలించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, పెదకూరపాడు నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి ముసగోటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన అమరావతిలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ 7వ తేది మధ్యాహ్నం 3 గంటలకు వినుకొండలో మహా ప్రదర్శన అనంతరం 4 గంటలకు వినుకొండ మెయిన్ సెంటర్‌లో స్థూపం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో రాష్ట్ర సీపీఐ కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, కాసా రాంబాబు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. సభను జయప్రదం చేసేందుకు ఈ ప్రాంత యావన్మంది హాజరుకావాలని కోరారు. అలాగే 8వ తేదిన జరిగే ప్రతినిధుల సభ పరిమితంగా ఈ ప్రాంతం నుంచి డెలిగేట్స్‌గా ఉండాలని కోరారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

పాఠశాలలను సందర్శించిన విద్యాశాఖ సిబ్బంది

విశాలాంధ్ర-దాచేపల్లి : విద్యా శాఖ పల్నాడు జిల్లా, సమగ్ర శిక్షా సిబ్బంది పలువురు సోమవారం గ్రామీణ మండ లాన్ని సందర్శించారు. విద్యార్థుల మూ ల్యాంకన పుస్తకాలను పరిశీలించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రకు సంబంధించిన విద్యార్థుల కిట్లను పరిశీలించారు. బయోమెట్రిక్ అథంటికేషన్ తక్కువగా ఉన్న తంగెడ గ్రామాన్ని సందర్శించి అక్కడి మూడు పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు తక్కువగా ఉన్న వారందరి ఇళ్ళకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రతి రోజు పాఠశాలకు తమ పిల్లలను పంపించాలని కోరారు. వారిలో ఏఎస్ఓ పద్మారావు, ఏపీఓ శంకరరాజు, ఏఎల్ ఎస్ఈ శ్రీనివాసరావు, ఎంఈఓ పినాకపాణితో స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

గల్లంతైన బాలుడి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండలంలోని ఎత్తిపోతల జలపాతంలో గత ఆదివారం ఈతకు వెళ్లి మృతిచెందిన బాలుడి మృతదేహం సోమవారం లభ్యమైనట్లు విజయపురిసౌత్ ఎస్ఐ అశోక్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మిర్యాలగూడకు చెందిన షేక్ సమీర్(17) తన స్నేహితుడు నజీర్‌తో కలిసి నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ తిలకించేందుకు వచ్చాడు. అనంతరం ఎత్తిపోతల చేరుకొని అక్కడ ఈతకు దిగారు. ప్రమాదవశాత్తు సమీర్ నీటిలో మునిగి గల్లంతయ్యాడు. నజీర్‌కు ఈత రావడంతో సురక్షితంగా బయటపడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విజయపురిసౌత్ ఎస్ఐ అశోక్ పేర్కొన్నారు.

రూ.10 లక్షల బంగారం చోరీ

విశాలాంధ్ర-రెంటచింతల : రెంటచింతలలో జరిగిన చోరీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం ఘటనా వివరాలిలా ఉన్నాయి. స్థానిక రేంజర్ బజారులో ఉన్న జెట్టిపాలెం ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుడు జనార్దన్ శనివారం మాచర్ల కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. సోమవారం ఉదయం ఏడు గంటల సమయంలో ఇంటికి చేరాడు. బయట గేటు తాళం పగలకొట్టి ఉంది. గృహంలోకి వెళ్లి బీరువా దగ్గరికి వెళ్లి చూడగా రాడ్డుతో తలుపులు విరగతీశారు. అందులో ఉన్న 122 గ్రాముల బంగారు నగలు రూ.20 వేల నగదు అపహరించినట్టు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గుంటూరు నుంచి క్లూస్ టీం ఇంటిని పరిశీలించింది. వేలిముద్రలు సేకరించారు. ఘటనా స్థలాన్ని కారంపూడి సీఐ శ్రీనివాసరావు, ఎస్సై నాగార్జున పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని ఏ సెక్టార్ నందు లైబ్రరీ బజార్ అంగనవాడి సెంటర్లలో తల్లిపాల వారో త్సవాలు సోమవారం నిర్వహించారు. ఈనెల 1నుండి 7వరకు ఈ వారో త్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలను 6 నెలల లోపు బాలింతలను ఆహ్వానించి వారికి తల్లిపాలపై అవగాహన కల్పించడం, తల్లిపాల ప్రాముఖ్యతను తెలియపరుస్తూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టాలని, బిడ్డకు ఆరు నెలలు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వా లని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ శేషకుమారి, హెచ్.వి. మేడం కమల బాయి, ఏఎన్ఎం అశ్విని, అంగన్వాడి కార్యకర్తలు జి. సుజాత, ఏ. రత్నకుమారి, సిహెచ్ సుచరిత, ఎం.రమాదేవి, ఎస్. ఉమామహేశ్వరి, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

మక్కెన చిన్న రామయ్య విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - వినుకొండ : కోటప్పనగర్, పెదకంచర్ల గ్రామంలో మక్కెన చిన్న రామ య్య 8వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ మక్కెన చినరామయ్య ఆనాడు అన్ని రాజకీయ పార్టీల నేతలతో మంచి సంబంధాలు కలిగి మంచి గుర్తింపు పొందారని, ఆ ప్రాంత గ్రామాల్లో కార్మికులకు, పేద కుటుంబాలకు అండగా ఉన్నారని అన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి బోనాల మహోత్సవం

విశాలాంధ్ర-గురజాల : మండలంలోని చర్లగుడిపాడు గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకొని సోమవారం శ్రీ గంగమ్మ తల్లి బోనాల మహోత్సవం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో కొలువై ఉన్న శ్రీ గంగమ్మ తల్లికి నిమ్మకాయలు, పూలదండలు, వేప ఆకులతో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. బోనాలను పసుపు, కుంకుమలు వేప ఆకులతో ప్రత్యేకంగా అలంకరించి తల మీద పెట్టుకుని మాతంగి చిందులు, యువకులు కేరింతలతో గ్రామ వీధులలో ఊరేగింపుగా తిరిగి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. రాత్రివేళ అమ్మవారి కుంకుమ బండ్లు ఏర్పాటు చేసి యాదవుల ఆచారంతో ఊరేగింపు చేపట్టారు. సాంస్కృత కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మూలముడుసు లింగయ్య యాదవ్, అమర్నాథ్, శివనాగు, సాంబయ్య, గోరిమెళ్ళ అంబరాజు, శ్రీనివాసరావు, యాదవ సంఘం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికలకు 59 నామినేషన్లు

నేడు ఉపసంహరణకు అవకాశం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికల నిర్వహణకు వచ్చిన మొత్తం 59 నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ పూర్తయిందని, అన్ని నామినేషన్లు నిబంధనల ప్రకారం ఉన్నాయని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్అఫీషియో జాయింట్ సెక్రటరీ, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి డి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీన విదుదల చేసిన ఎన్నికల షెడ్యూలు ప్రకారం జూలై 30 నుంచి ఆగస్టు 1 వరకు పాలకవర్గ ఎన్నికల నామినేషన్లు స్వీకరణ పూర్తయిందని, మొత్తంగా మూడు రోజుల్లో వచ్చిన నామినేషన్లు వైస్ ప్రెసిడెంట్‌కు 8, ట్రెజరర్‌కు 7, సెక్రటరీకి 7, జాయింట్ సెక్రటరీకి 15, ఎగ్జిక్యూటివ్ బాడీమెంబర్స్‌కు 22 నామినేషన్లు వచ్చాయన్నారు. వివిధ పదవులకు వచ్చిన 59 నామినేషన్లను స్క్రూటినీ చేయగా, అన్ని నామినేషన్లు నిబంధనల ప్రకారం నామినేషన్లు వేయుట జరిగిందన్నారు. స్క్రూటినీ పూర్తయిన 59 నామినేషన్లను ఎన్టీఆర్ స్టేడియంలో డిస్ప్లే చేయుట జరిగిందన్నారు. 5వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని, ఎవరైనా అభ్యర్థులు వారి వారి నామినేషన్లు ఉపసంహరించదలచుకుంటే ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చని, ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం మధ్యాహ్నం 3 గంటల తరువాత ఫైనల్ నామినేషన్ల లిస్టులను డిస్ప్లే చేయుట జరుగుతుందన్నారు.

ముఖ్య గమనిక: ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీలో శాశ్వత సభ్యత్వం కలిగిన అభ్యర్థులు ప్రతిఒక్కరూ ఈ నెల 10వ తేదీలోపు ఎన్టీఆర్ స్టేడియం శాశ్వత సభ్యత్వ ఐడీ నెంబర్, పేరు, ఫోన్ నెంబర్ వంటి వివరాలను రెండు పాస్‌పోర్ట్ ఫొటోల వెనుక వైపు వ్రాసి, ఎన్టీఆర్ స్టేడియంలోని కౌంటర్‌లో తప్పనిసరిగా అందజేయాలని కోరారు.

రోడ్ల నిర్మాణంలో స్టీల్ స్లాగ్ వినియోగించేందుకు చర్యలు

విశాలాంధ్ర-తుళ్లూరు : రాష్ట్ర ప్రభుత్వం వ్యర్థాల నుంచి సంపద అనే దృష్టితో వ్యవస్థాపక మార్పుల వైపు అడుగులు వేస్తోందని, ఈ నేపథ్యంలో ఉక్కు పరిశ్రమల నుంచి ఏర్పడే స్టీల్ స్లాగ్ అనే వ్యర్థ పదార్థాన్ని రహదారుల నిర్మాణం, మరమ్మతుల పనుల్లో వినియోగించేందుకు చర్యలు తీసుకుంటుందని రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చెప్పారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం మందడం జడ్పీ హైస్కూల్ వద్ద స్టీల్ స్లాగ్ అనే ఉక్కు పరిశ్రమలోని వ్యర్థపదార్థాన్ని తారుతో మేళవించి తయారుచేసిన మిశ్రమం 'ఎకో ఫిక్స్'తో రోడ్డు నిర్మాణం ప్రక్రియను సోమవారం మంత్రి పరిశీలించారు. కొత్త ఎకోఫిక్స్ మిశ్రమ పదార్ధం పర్యావరణహితంగా, లాభదాయకంగా ఉంటుందని మంత్రి చెప్పారు. ఇన్‌స్టెంట్ యూజ్ మెటీరియల్ కావడంతో అవసరం వచ్చిన వెంటనే రోడ్డుపై గుంతల్ని పూడ్చేందుకు ఉపయోగించవచ్చని, వర్షాకాలం కూడా ఇది సమర్ధవంతంగా పనిచేస్తుందని మంత్రి చెప్పారు. సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఆర్ఆర్ఐ) శాస్త్రజ్ఞులు పరీక్షించి, ప్రస్తుతం రోడ్డు నిర్మాణంలో వినియోగిస్తున్న అన్ని పదార్థాల కంటే మన్నికగా, తక్కువ ఖర్చుతో పనిచేసే ఉత్తమ పదార్థంగా గుర్తించారని మంత్రి తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు నాణ్యత ప్రమాణాలతో అందించాలన్న లక్ష్యంతో ఇటువంటి వినూత్న విధానాలను అందిపుచ్చుకొని ప్రయోగాత్మకంగా చేపట్టడం జరుగుతుందని మంత్రి చెప్పారు. ఆర్ అండ్ బీ ఏఈఈ కె.రాజశేఖర్, డీఈఈ పి.లక్ష్మీనారాయణ, ఈఈ సి.విశ్వనాథరెడ్డి, ఎస్ఈ శ్రీనివాస మూర్తి పాల్గొన్నారు. తొలుత మంత్రిని ఆర్ అండ్ బీ అధికారులు, సిబ్బంది పూలమాలలతో సత్కరించారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం

విశాలాంధ్ర-పొన్నూరు : భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో పోస్ట్ కార్డులు రాయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు ఏడుకొండలు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా పాల్గొన్న భవన నిర్మాణ సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, పొన్నూరు నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షులు ఆరేటి రామారావు మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డును గత వైసీపీ ప్రభుత్వం జీఓ నెంబర్ 1214ను ప్రవేశపెట్టి బోర్డులో ఉన్న రూ.1200 కోట్లు ప్రభుత్వ అవసరాలకు దారి మళ్లించి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ బోర్డు పునఃప్రారంభిస్తామని పెండింగ్‌లో ఉన్న క్లైములు పరిష్కరించి నిధులు మంజూరు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కార్మికులందరి చేత ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి 13 నెలలు గడచినప్పటికీ సంక్షేమ బోర్డు ఊసే ఎత్తకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ విషయమై రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గం పిలుపు మేరకు పొన్నూరు నియోజకవర్గ భవన నిర్మాణ కార్మికులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు పోస్ట్ కార్డులు వేసి తద్వారా కార్మిక సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లి సంక్షేమ బోర్డు సాధించుకునేందుకు పోస్ట్ కార్డులు రాయడం జరిగిందని చెప్పారు. పొన్నూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు పోస్ట్ కార్డు ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య, కోశాధికారి శివాజీ, ఉపాధ్యక్షులు రంగారావు, వీరయ్య, సాంబశివరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ దాసరి సోమయ్య వర్ధంతి

విశాలాంధ్ర-పొన్నూరు : ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, ఉత్తమ ఉపాధ్యాయుడు, పొన్నూరు పట్టణాభివృద్ధి సంస్థ మాజీ కార్యదర్శి, సీపీఐ పొన్నూరు నియోజకవర్గ మాజీ కార్యదర్శి దాసరి సోమయ్య 12వ వర్ధంతి సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో కార్మికులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మీనుగ సత్యనారాయణ అధ్యక్షత వహించగా సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దాసరి సోమయ్య మాస్టారు నీతినిజాయితీకి నిలువుటద్దమని అన్నారు. చిన్నతనంలోనే స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ పాదయాత్రలో పాల్గొన్నారని చెప్పారు. కట్టంపూడి అడ్డరోడ్ నుంచి తాళ్లపాలెం గ్రామానికి వెళ్లిన తర్వాత మహాత్మా గాంధీ సోమయ్య మాస్టారు చేతిలోని పెన్ను తీసుకొని చాలా మందికి ఆటోగ్రాఫ్ ఇచ్చారని గుర్తుచేశారు. గాంధీ రాసిన ఆ పెన్నుని ఆయన జీవితాంతం తన దగ్గర ఉంచుకొని గాంధీని స్మరించుకున్నట్లు వారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ దాసరి సోమయ్య మాస్టారు ఆదర్శాలు, భావాలు నేటితరం యువకులు, కార్మికులు ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం ఉందని అన్నారు. పొన్నూరు పట్టణాభివృద్ధి సంస్థ కార్యదర్శిగా పట్టణ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. పొన్నూరు రైల్వే స్టేషన్‌లో పినాకిని ఎక్స్‌ప్రెస్ ఆగేందుకు అనేక పోరాటాలు చేసి విజయం సాధించారని, రైల్వే స్టేషన్‌కు రెండవ వైపు బుకింగ్ ఆఫీస్ ఏర్పాటు చేయటంలో, స్టేషన్ నుంచి తుంగభద్ర ట్రైన్ వరకు రెండు వైపులా రోడ్డు, మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయటంలో ఆయన కృష్ణయ్యతో కలిసి పోరాడి సాధించారని అన్నారు. ప్రస్తుత పట్టణాభివృద్ధి కమిటీ చైర్మన్ యాసిన్ బాబా మాట్లాడుతూ మేము పొన్నూరు పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయగలుగుతున్నామంటే దానికి మా గురువు సోమయ్య మాస్టారు కారణమని మార్గదర్శి అని అన్నారు. పొన్నూరు పట్టణ కార్యదర్శి జంపని గోవిందరాజు, ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కూచిపూడి రత్నబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా సోమయ్య మాస్టారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎడ్ల వందనం, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుంటూరు ఏడుకొండలు, పెయింటింగ్ యూనియన్ నాయకులు గుమ్మడి రోశయ్య, ఆటో యూనియన్ నాయకులు బాబురావు, బాజీ, రాఘవులు, సీతారామయ్య, సుబ్బయ్య, ఖగ్గ నాగాంజనేయులు, ఎం.నాగేశ్వరరావు, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

విశాలాంధ్ర-తెనాలి : సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యాక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెనాలి సబ్ కలెక్టరు వి.సంజనాసింహా, జిల్లా ఉప వైద్య ఆరోగ్యాధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిణి పూడి విజయగౌరి పాల్గొని తల్లిపాల ఆవశ్యకతపై గోడ ప్రతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సంజనా సింహా మాట్లాడుతూ, తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో వుందని అన్నారు. తల్లిపాలకు ప్రత్యామ్నాయం లేదని, తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు. తెనాలి జిల్లా ఉపవైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ మాట్లాడుతూ, బిడ్డలకు తల్లిపాల వలన వ్యాధినిరోధకశక్తి పెరుగుతుందని, తల్లిపాలు తాగిన బిడ్డలకు మేధస్సు అధికంగా వుంటుందని అన్నారు. వ్యాధుల బారిన పడకుండా తట్టుకునే శక్తిని కలిగి వుంటారని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారిణి పూడి విజయ గౌరి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశానుసారం ఆగస్టు 1నుండి 7రకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిడ్డకు పాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులకు బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు కొడాలి సౌజన్య, వై.నాగమణి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెనాలి రూరల్ మండలం నందివెలు గ్రామంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతను అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వై.యామిని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా వైసీపీ: అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కార్యకర్తలకు అండగా నిలవడంలో వైసీపీ ఎప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్సీ, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు కార్యకర్తల సంక్షేమం కూడా పార్టీకి ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ రెంటపాళ్ళ పర్యటన నేపథ్యంలో ఏటుకూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంగళాయపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సింగయ్య కుటుంబాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు తదిదర నేతలతో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బలసాని కిరణ్ కుమార్ వ్యక్తిగతంగా సింగయ్య కుటుంబానికి రూ.5 లక్షలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. పార్టీ నేతలు మెట్టు వెంకటప్పారెడ్డి, దుగ్గెంపూడి యోగీశ్వరరెడ్డి, కార్పొరేటర్ పాపతోటి అంబేద్కర్, వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

LOSS OF PASSPORT

I, **JANDEMM VENKATA KIRHSORE** S/o. **J SATYANARAYANA**, resident of Door No:33-15-732, Beside Yaganti Apartment, Vasantharayapuram, Guntur, Guntur District, A.P. I lost my original Passport **No.E1996636** (Issued on 14-05-2002 expiry on 13-05-2007 at Hyderabad) while I was traveling from my house to Arundelpet for xerox on 25-07-2025. If anybody finds it, please inform me throught **cont: 79951 63363**.

VIRAT CRANE INDUSTRIES LTD.,
CIN No : L74999AP1992PLC014392
D.No 25-18-54, Opp: Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, Guntur -522004. © 0863-2223311 e-mail ID : vcil@cranegroup.in, Web: www.cranegroup.in

Dear Shareholder(s),
Subject: Transfer of Dividend and respective equity shares of the company in case of Unclaimed Dividend in previous 7 (seven) consecutive years to Investor Education an d Protection Fund (IEPF).
As our long term valued Shareholder, we would like to inform you that in terms of the provisions of Section 124(5) and other applicable provisions of the Companies Act, 2013 ("the Act") and the Rules framed there under [including any amendment(s) /modification(s) / re-enactment(s) thereof], all Unpaid / Unclaimed Dividend for a period of 7 (seven) consecutive years, are required to be transferred by the Company to the Investor Education and Protection Fund (IEPF) established by the Central Government. Further, Section 124(6) of the Act, read with Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016 ("the said Rules") require that all Shares in respect of which Dividend has not been paid or claimed for 7 (seven) consecutive years or more, shall also be transferred by the Company to IEPF. Full details of such Unclaimed Dividends are updated by the Company on the website of Ministry of Corporate Affairs (MCA) and on the website of the Company at **https://viratcraneindustries.com/**
Accordingly, the Company is required to transfer to IEPF authority, of all the Equity Shares along with dividend against which the Final Dividend for the Financial Year 2017-18 has remained Unclaimed / Unpaid for seven years. Hence the company has to transfer the above said Final dividend and respective shares upon completion of 7 (seven) years since declaration of dividend in the F.Y2017-18 i.e., by **Tuesday, 4th November, 2025 to IEPF.**
Our records indicate that Dividend against Equity Shares held in your name has been remained Unpaid/Unclaimed. You are therefore requested, to claim the Unpaid / Unclaimed Dividend due to you by making an application as per attached enclosure immediately to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents, on or before due date, preferably by **Saturday, 1st November, 2025.** You are requested to note that if the Dividend amounts are not claimed by **Tuesday, 4th November, 2025,** or such other date, as may be applicable under the law, the Company will be compelled to transfer the Dividend along with respective Equity Shares (whether held in physical or electronic form) to IEPF, without any further notice, by following the due process as provided in the said Rules, which is provided in the said Rules, which is as under:-
(1) If you hold Equity Shares in physical form: Duplicate Share Certificate(s) will be issued and Equity Shares will be transferred to IEPF. The Original Share Certificate(s) which is registered in your name and is / are held by you will automatically stand cancelled and be deemed non –negotiable.
(2) If you hold Equity Shares in electronic form: Your Demat Account will be debited for the Equity Shares liable to be transferred to IEPF.
However, after the transfer of Equity Shares to IEPF, you may claim from IEPF authority, both Unclaimed Dividend amount(s) and the Equity Shares, by making an online application in the prescribed e-Form IEPF-5 and by sending physical copy of the same duly signed (as per registered specimen signature) along with requisite documents enumerated in the said e-Form IEPF-5 to the Nodal Officer of the Company at its Registered Office for verification of the claim or to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents of the Company, for verification of your claim. We shall send a verification report to IEPF for refund of Unclaimed Dividend amount(s) and transfer of the Equity Shares back to the credit of the concerned Shareholder.
The said Rules and the Application Form (e-Form IEPF-5), as prescribed by the MCA for claiming back the Equity Shares / Unpaid Dividend(s) are available on the website of MCA at **www.iepf.gov.in.**
Please note that no claim shall lie against the Company in respect of Unclaimed Dividend(s) and Equity Shares transferred to IEPF in terms of the said Rules. You are requested to take immediate necessary action, in order to avoid getting your Equity Shares compulsorily transferred to IEPF.
Kindly contact the company/our registrar and share transfer agent if you have any queries at the following address/es's:

Company Secretary,
Virat Crane Industries LTD,
D.No:25-18-54, Opp: CBNP Works,
Main Road, Sampath Nagar,
Guntur-522004. Tel No: 0863-2223311.

Bigshare Services Private LTD,
306, 3rd Floor, Amruthaville,
Opp: Yasodha Hospital, Somajiguda,
Hyderabad-500082

Date : 05-08-2025
Place : Guntur

For Virat Crane Industries Limited
Sd/- Adi Venkata Rama.R
(Company Secretary & Compliance Officer)

స్మార్ట్ మీటర్లు వద్దంటూ సంతకాల సేకరణ

విశాలాంధ్ర-మంగళగిరి : అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ సోమవారం మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో విద్యుత్ వినియోగదారుల నుంచి సీపీఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగిస్తే విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని అన్నారు. కరెంట్‌ను కూడా సెల్‌ఫోన్ రీఛార్జ్ లాగా రీఛార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ నెల 5వ తేదీన మంగళగిరి పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. విద్యుత్ వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రత్నాల చెరువు శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు, గంజి శ్రీనివాసరావు, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభల గోడప్రతుల ఆవిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరులో ఈ నెల 17,18 తేదీలలో జరగనున్న సీపీఐ జిల్లా 26వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గోడప్రతులను ఆవిష్కరించారు. సోమవారం మంగళ గిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాసభల్లో పార్టీ పురోగతి, కార్మిక, కర్షక, ఉద్యోగ రంగ సంస్థలపై చర్చించుకున్నట్లు ఆయన తెలిపారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, దేశ సంపదని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.

సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవర ప్రభాకర్ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లపై ప్రజలకు అధిక భారం పడుతుందని దానివలన సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారని ఆయన అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అదానీతో చేసు కున్న విద్యుత్ ఒప్పందాలను కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈ నెల 17, 18 తేదీలలో జరిగే సీపీఐ గుంటూరు జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని ప్రభాకర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, రత్నాల చెరువు శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు, కొత్తపేట సీపీఐ శాఖ సభ్యులు ఎస్కే సుభాని, బాపనపల్లి వెంకటేశ్వరరావు, బేగ్, నందం చిన్న, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్‌గా డాక్టర్ శ్రీనివాస రెడ్డి

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘ స్టేట్ కౌన్సిలర్‌గా పల్నాడు జిల్లా నుంచి పెదకూరపాడు మండల పరిధిలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎ.శ్రీనివాస రెడ్డి ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయ్యారు. నరసరావుపేట ప్రకాష్ నగర్‌లోని తిలక్ మున్సిపల్ హైస్కూల్లో జరిగిన పల్నాడు జిల్లా ప్రధానో పాధ్యాయుల సంఘ సమావేశంలో శ్రీనివాస రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డిని పలువురు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, పీసీ చైర్‌పర్సన్ బి.చంద్ర కుమారి, గ్రామ పెద్దలు ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య, మునుగోడు హైస్కూల్ హెచ్‌ఎం కె.వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ టి.చంద్రయ్య, ఇతర ప్రముఖులు అభినందించారు.

డబ్బా పాలకన్నా.. తల్లిపాలే ముద్దు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డబ్బా పాలకన్న తల్లిపాలు ముద్దు అని ఐసీడీఎస్ సూపర్ వైజర్ బి.జ్యోతి అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఐపీడీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్ నందు 'తల్లిపాల వారోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు హాజరయ్యారు. అనంతరం జ్యోతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి పాలు ఇవ్వాలని, ఇలా ఇవ్వటం వలన బిడ్డకు కావాల్సిన రోగ నిరోధక శక్తి, తెలివి తేటలు, ఆరోగ్యం, చురుకుదనంగా ఉంటారన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వటం వలన భవిష్యత్‌లో ఆ తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా..బరువు పెరగకుండా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐపిడికాలనీ (యూపీహెచ్‌సీ)సీఓ పద్మ, డాక్టర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతరులు హాజరయ్యారు.

సీఎం చంద్రబాబు రైతు పక్షపాతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : సీఎం చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024 ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు నాయుడు రైతులకిచ్చిన హామీని అమలు చేయడంలో కేంద్రం సహకారంతో రాష్ట్రం నుంచి రూ.5 వేలు, కేంద్రం నుంచి రూ.2 వేలు మొత్తం రూ.7 వేలు తొలివిడతగా రైతులకు వారి ఎకౌంట్‌లలో జమ చేయడం హర్షణీయమన్నారు. సంవత్సరానికి రూ.20 వేలు ప్రతి సంవత్సరం రైతులకు వారి ఎకౌంట్లలో జమ చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతు సోదరులలో సంతోషాన్ని నింపిందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని, వైసీపీ పాలనలో రైతు ఆత్మహత్యల్లో మన రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలోనూ కౌలు రైతు ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉండటం రైతుల పట్ల జగన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందని అన్నారు. రైతు కుటుంబంలో పుట్టిన చంద్రబాబుకు రైతుల కష్టాలు తెలుసునని... అందుకే పెద్ద మొత్తంలో సాయం అందిస్తున్నారని తెలిపారు.

ఇళ్లను కూల్చితే చూస్తూ ఊరుకోం: సీపీఐ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పేదల ఇళ్లను కూల్చివేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ అన్నారు. మోతిలాల్ నగర్ ప్రజల సమస్యలను సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లారు. ఐదు దశాబ్దాలుగా పక్కా గృహాలు ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్న మోతిలాల్ నగర్ ప్రజల ఇళ్లను కూల్చవద్దంటూ కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ నేటి సమాజంలో ఇల్లు అనేది కేవలం ఆర్థికపరమైన వ్యవహారం కాదని సామాజిక భద్రత, ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని అన్నారు. మున్సిపల్, రైల్వే శాఖ అధికారులు ప్రజల ఆత్మాభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని వారు సూచించారు. ఏ విధమైన ప్రత్యామ్నాయ మార్గాలు చూపించకుండా బలవంతంగా ఇల్లు కూల్చివేస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. టిడ్కో ఇల్లు లేదా ఎన్డీఏ కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు సెంట్లు స్థలం, రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి వారికి అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు చేసేటువంటి అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని అభివృద్ధి పేరుతో అన్యాయంగా ఇళ్లను ధ్వంసం చేస్తా ఉంటే సహించేది లేదన్నారు. ప్రజల వద్ద నుంచి వచ్చేటువంటి ప్రతిఘటనకు అధికారులే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు జంగాల చైతన్య, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, మోతిలాల్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

నరసింహునికి బంగారు కానుక

విశాలాంధ్ర-మంగళగిరి : శ్రీ లక్ష్మీ నరసింహుని ఆలయంలో స్వామివారి అలంకరణ నిమిత్తం విజయవాడకు చెందిన మంద్ర శ్రీనివాస్, భాగ్యశ్రీ దంపతులు రూ.1లక్ష విలువైన గులాబీ రంగు రాయి కలిగిన బంగారు గొలుసును బహూకరించారు. సోమవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి కోగంటి సునీల్ కుమారుకు అందజేశారు. మనుకొండ వీరభద్రరావు, శివపార్వతి దంపతులు రూ.1.80 లక్షల విలువైన తిరునామాలు వితరణ చేశారు.

సీపీఐ జిల్లా మహాసభల జయప్రదంపై ప్రచారం

విశాలాంధ్ర-రొంపిచర్ల : మాచవరం గ్రామంలో సోమవారం సీపీఐ నాయకులు పర్యటించారు. వినుకొండలో ఈ నెల7న జరిగే సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు మాట్లాడుతూ వినుకొండలో సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 7, 8 తేదీలలో సీపీఐ జిల్లా ద్వితీయ మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. 7న ర్యాలీ, బహిరంగ సభ, 8న ప్రతినిధుల సభ జరుగుతుందని అన్నారు. ఈ మహాసభల్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్ తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఈ మహాసభల్లో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, చిట్యాల శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, నాగేశ్వరరావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాసభల గోడప్రతుల ఆవిష్కరణ

విశాలాంధ్ర-తుళ్లూరు: ఈ నెల 17, 18 తేదీలలో జరిగే 26వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంక రరావు కోరారు. సోమవారం తుళ్లూరులో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షక, నిరుద్యోగ, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం సీపీఐ అలుపెరుగని పోరాటాలు కొనసాగించిందని గుర్తుచేశారు. 17వ తేదీ గుంటూరు నగరం లోని బ్రహ్మానంద రెడ్డి స్టేడియం నుంచి జరిగే ర్యాలీ అనంతరం మార్కెట్ సెంటర్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, గుర్రంకొండ సత్యానందం, ఖమ్మంపాడు దేవుని దయ, తోకల అనురాధ, తోకల జయమ్మ, షేక్ నాగుల్ మీరా, యాకోబు, బుజ్జి పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఈ నెల 7,8 తేదీలలో వినుకొండ పట్టణంలో నిర్వహించే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబూరావు కోరారు. పట్టణంలోని కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర గల కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నదని వెల్లడించారు. పేద ప్రజలకు కావలసిన సౌకర్యాలను, అధికారుల ద్వారా ప్రభుత్వాలకు తెలియజేసి పరిష్కరించడంలో సీపీఐ విశేష కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు సీపీఐ ఒక కేంద్రమవుతుందని తెలిపారు. అన్ని వర్గాల కులాలకు, రాజకీయ పార్టీల అతీతంగా సమస్యలను పోరాటంలో ముందుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బెదరకుండా ధైర్యంగా సమస్యలను పరిష్కరించుకుంటూ పోతూ ప్రజల వద్ద మంచి గుర్తింపు పొందిన పార్టీ సీపీఐ అన్నారు. విద్య, వైద్యం, కూడు, గుడ్డ తదితర అవసరాలు గల పేద ప్రజలకు సమకూర్చటంలో సీపీఐ ఇప్పటికీ కూడా ఎనలేని కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా పల్నాడు జిల్లా ఏర్పాటయ్యాక నిర్వహిస్తున్న జిల్లా ద్వితీయ మహాసభలను నిర్వహిస్తున్నారన్నారు. 7వ తేదీ మధ్యాహ్నం వేలాది మంది ప్రజలతో భారీ ప్రదర్శన, శివయ్య స్థూపం వద్ద బహిరంగ సభ జరుగుతుందని వెల్లడించారు. ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసన మండలి సభ్యులు జల్లి విల్సన్, కార్యదర్శ వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, జంగాల అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగిస్తారని, 8వ తేదీన జిల్లాలో ప్రతినిధుల సభ జరుగుతుందని వెల్లడించారు. ఈ సభలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు సహాయ కార్యదర్శి బొంతా ధనరాజ్, బొంతా కోటేశ్వరరావు, నాయకులు బొంతా నాసర్, చౌటుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - పెడన : పెడన మండలం నందమూరు వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో నూతనంగా చేరిన ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిచయం చేసే ఇండక్షన్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రహ్మచారి ఆమోహ చైతన్య రామకృష్ణ మిషన్ విజయవాడ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వల్పకాలిక ఆనందాల వైపు ఆకర్షితుల అవకుండా దీర్ఘకాలిక ఆనందం ఇచ్చే జ్ఞానం సంపాదించడం ద్వారా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని తద్వారా దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించవలనని పిలుపునిచ్చారు. నేటి విద్యార్థి లోకం ఆత్మ న్యూనత భావం విడనాడి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కాకి కుమార్ బాబు, ఎక్స్యూటివ్స్ డైరెక్టర్ దోసపాటి బాబా, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఆర్.ఎస్.రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి రాజా రమేష్, విభాగం అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదవిద్యార్థికి శీరంప్రసాద్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పెడన : మట్టిలో మాణిక్యాల లాంటి పేద విద్యార్థులు తమ ప్రతిభను కనబరచాలే గాని వారి ఆర్థిక పరిస్థితి వారి చదువులకు ఆటంకం కాకూ డదని ఒక నిరుపేద విద్యార్థికి తన పరీక్షల ఫీజు కింద ఆర్థిక సహాయం నగదును అందించామని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆరేపల్లి కిషోర్ అనే పేద విద్యార్థికి 5000 రూపాయలు నగదును ప్రెస్ క్లబ్ సభ్యుల కోరిక మేర సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా శీరం ప్రసాద్ మాట్లాడుతూ సెంట్ ఇన్సెంటు పల్లోటి పాఠశాల నందు ఆరేపల్లి కిషోర్ పదవ తరగతి చదువు తున్నాడని అతడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడని, మంచి ప్రతిభ గల విద్యార్థి అని పెడన ప్రెస్ క్లబ్ సభ్యులు తెలపడంతో వెంటనే స్పందించామన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి నడుం కట్టాలి వారి భవిష్యత్తు మెరుగ వ్వాలంటే చిన్న సాయం ఎంతో ప్రయోజనాన్ని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సామా జిక బాధ్యతతో ముందడుగు వేయాలి అని తెలిపారు. ఈ సందర్భంగా శీరం ప్రసాద్‌ను పెడన ప్రెస్ క్లబ్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెడన ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు పుట్టి కృష్ణప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యండూరి సుబ్రహ్మ ణ్యం, సభ్యులు అద్దంకి శంకర్, తోకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేవాంగ జాతి ప్రయోజనాల కోసం ఉద్యమిద్దాం

- రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు రాజకీయంగా గుర్తింపు పొందాలి
- పోలవరం గ్రామంలో దేవాంగ ఆత్మీయ సమావేశం.
- జై దేవాంగలి సెల్ ఫోన్ స్టిక్కర్స్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : పెడన నియోజకవర్గం గూడూరు మండలంలోని పోలవరం గ్రామంలో దేవాంగ కళ్యాణమండపంలో దేవాంగ కుల బాంధవుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశైల నిత్య అన్నదాన దేవాంగ సత్రం మరియు తిరుపతి నిత్య అన్నదాన దేవాంగ సత్రాల అధ్యక్షులు,బొమ్మనా బ్రదర్స్ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, పెద్దలు బొమ్మన దుర్గాప్రసాద రావు , ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, పెడన మున్సిపల్ మాజీ చైర్మన్ బండారు ఆనంద్ ప్రసాద్ గారు, దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి , రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రస్తుత గౌరవ అధ్యక్షులు నక్కిన చిన వెంకట రాయుడు గారు, ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి శివ శంకరయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేవాంగ కుల జాతి ఉనికి కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని అవసరమైతే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేవాంగ కులస్తులు రాజకీయంగా రాణించేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని, రాజకీయంగా రాణించాలంటే ఐకమత్యం చాలా అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా దేవాంగ కులదైవం లిశ్రీమత్ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఫోటోతో కూడిన జై దేవాంగ అనే స్టిక్కర్‌లి ను పెద్దలు ఆవిష్కరించారు. అనంతరం మంగళగిరిలో స్థిరపడిన పెడన వాస్తవ్యులు కోసనం కోట శ్యామలరావు మాస్టారుకి గత నెలలో న్యూఢిల్లీలో గౌరవ డాక్టరేట్ మరియు ఇటీవల విద్యా వాచస్పతి బిరుదు ప్రధానం నేపథ్యంలో ఆయనను దేవాంగ సంఘ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి కొండపల్లి పరమేశ్వర రావు, దేవాంగ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు పులి రామచంద్ర, దేవాంగ అర్చక,పండిత, పురోహిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా రామారావు, దేవాంగ మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షులు మడా రాము, పశ్చిమ గోదావరి జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వట్టం గణేష్, నరసాపురం దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అల్లంకి నాగేశ్వర రావు, మంగళగిరి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మరియు రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు బల్ల వెంకట రమణ, దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాస కుమార్, పోలవరం సర్పంచ్ నక్కిన నాగరాజు, పోలవరం మాజీ సర్పంచ్ మరియు దేవాంగ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కరుపర్తి రత్నం, దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పడవల మోహన త్రినాథ్, పెడన దేవాంగ యూత్ అధ్యక్షుడు, దేవాంగ యువజన విధాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊటుకూరి సుధీర్, రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం సహాయ కోశాధికారి పుత్చల సుబ్రమణ్యం, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడక విశ్వేశ్వర రావు, జక్కుల తారక బ్రహ్మం, కరుపర్తి గగన్, కారుపర్తి మల్లి, చేనేత సహకార సంఘాల ప్రతినిధుల, స్థానిక దేవాంగ సంఘాల నాయకులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

ఉద్యోగ విరమణ చేసిన వ్యక్తికి మరలా కాంట్రాక్టు పద్ధతిలో డైరెక్టర్ పదవి ఇవ్వటం తగదు

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర పశు సంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ పదవికి ఉద్యోగ విరమణ చేసిన వ్యక్తిని మరలా డైరెక్టర్ పదవికి కాంట్రాక్టు పద్ధతిలో నియమించాలని అనుకొవటం రాజ్యాంగ విరుద్ధం తక్షణం అటువంటి నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకొవాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఆనిమల్ హస్బెండ్రి గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్.ఎస్.కృష్ణారావు తెలిపారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 31న పశు సంవర్ధక శాఖ డైరెక్టర్‌గా రిటైడ్ అయిన టి.దామోదరనాయుడును మరలా కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించటం వలన పదవికి అర్హత ఎంతో మంది నష్టం కలుగుతుందన్నారు.రిటైర్ అయిన ఏ వ్యక్తికి ఇవ్వడం అంటే సమానత్వం,సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకమైన ప్రక్రియ అవుతుందన్నారు.పశు సంవర్ధక శాఖ లో డైరెక్టర్ పదవికి అర్హత గల అధికారులు ఉన్నప్పటికి సీనియారిటీ నియమాలు, ప్రమోషన్ రూల్స్ స్పష్టమైన నియామక ప్రక్రియ ఉన్నప్పటికీ వాటిన్నిటిని

పాటించకుండా, డిపార్ట్మెంట్ లోని అన్ని ఉద్యోగ సంఘాలు వ్యతిరేకస్తున్నప్పటికీ రిటైర్ అయిన అధికారిని తిరిగి అదే పదవి ని అప్పచెప్పాలనే ప్రయత్నం చేయడంను తమ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి అన్నారు. వెటర్నరీ డాక్టర్ నుండి డైరెక్టర్ వరకు ఒక పద్ధతి ప్రకారం నడుస్తున్న ప్రమోషనల్ ఛానల్ దెబ్బతిని అందరు నష్టపోయే పరిస్థితి వస్తుంది అలాగే సీనియారిటి హక్కులను కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. రాజ్యాంగ బద్ధముగా ఆర్టికల్ 14,16 ఉల్లంఘన చేయడం ఫండమెంటల్ రూల్ 56(ఎ) ప్రకారం 62 సం.లు సరిగా చేయవల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర స్థాయి లో సీనియారిటీ ప్రకారం ప్రమోషన్ ద్వారా డైరెక్టర్ పదవికి అర్హులు వరుసలో ఉన్నారన్నారు.వారిలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు ముందు వరుసలో ఉన్నారు.అలాగే మహిళా అధికారులకు నష్టం జరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తుందన్నారు.వీరందరికి అర్హత ఉన్న ఆ పదవి దక్కనివ్వకుండా వివక్షత చూపు తున్నారన్నారు.ఇటీవల జరిగిన శాఖ బదిలీ ప్రక్రియలో జివో నియమాలు ను ఉల్లంఘన చేయడం ఎంతో మంది ఉద్యోగులు న్యాయం కోసం కోర్టులు ను ఆశ్రయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి తగిన చర్యలు తీసుకొవాలని లేకుంటే భవిష్యత్తు కార్యచరణ చేపడామని హెచ్చరించారు. దీనిపై యే విధమైన చర్య తీసుకోకపోతే భవిష్యత్తులో ఈ విషయమై నిరసన తెలియచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎల్. గణేశ్వరరావు, కోశాధికారి డాక్టర్ ఎన్. సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. రవిబాబు, జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఇ. రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం

- జిల్లా గవర్నర్ ఆంజనేయులు
- చల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ముమ్మనేని నాని అట్టహాసంగా ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - చల్లపల్లి : సేవా కార్యక్రమాల నిర్వహణలో మేటిగా చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తి దాయకమని జిల్లా గవర్నర్ వివిపిఎస్. ఆంజనేయులు, పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ దామెర్ల శ్రీశాంతిలు అన్నారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక శారదా గ్రాండియర్ ఫంక్షన్ హాలులో అట్టహాసంగా జరిగింది. క్లబ్ అధ్యక్షునిగా ఉప సర్పంచ్ ముమ్మనేని నాని అట్టహాసంగా బాధ్యతలు స్వీకరిం చగా, కార్యదర్శిగా వరదా హరి గోపాల్, కోశాధికారిగా నర్రా సాయి బాబులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అతిథులు మాట్లాడుతూ, చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవల్లో వారికి వారే సాటి అని అభినందించారు. జిల్లా క్లబ్ ఏ కార్యక్రమం ఇచ్చినా విజయవంతంగా పూర్తిచేస్తారనీ, ఆదర్శవంతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. ఉపసర్పంచ్ గా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసే ముమ్మనేని నాని లయన్స్ క్లబ్ అధ్య క్షునిగా ఎన్నికకావటం అభినందనీయమనీ, జిల్లాలో బెస్ట్ ప్రెసిడెంట్‌గా సేవలు అందించాలని ఆకాంక్షించారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన నాని మాట్లాడుతూ, తోటి లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో అందరూ మెచ్చేరీతిలో, ఆదర్శవంతంగా సేవలందిస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా ప్రతినిధులు సిహెచ్, శ్రీనివాసరెడ్డి, మద్దినేని చక్రధర్, కొర్రకూటి శ్యామ్ ప్రసాద్, డాక్టర్ యర్రంరెడ్డి గాంధీ, డాక్టర్ యక్కటి సుధాకర్ బాబు, జడ్ సి మోపిదేవి వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్. రాజేశ్వర రావు, ముత్య ప్రసాద్, గత అధ్యక్ష కార్యదర్శులు రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి ప్రసాద్, ఐవీఎం డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్, పారిశ్రామికవేత్తలు గడ్డిపాటి శ్రీనివాసరావు, కోనేరు మారుతీప్రసాద్, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ పిఎస్వి. సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ మోర్ల రాం బాబు, రైతునేత వీర మాచనేని భవానీప్రసాద్, ఏఎంసి చైర్మన్లు తోట కనకదుర్గ, దోనెపూడి శివరామయ్య, డీసీ చైర్మన్లు నిడమానూరి దిలీప్ కుమార్, అయినపూడి భానుప్రకాష్, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, డీటీ శ్రీలత, ఎల్ ఐసి బీఎం ఆకుల హరి ప్రసాద్, ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్, కోనేరు బలరాం, రావి నాగేశ్వర రావు, హనుమనుల సురేంద్రనాధ్ బెనర్జీ, అడ్డాడ ప్రసాద్ బాబు, ఆకుల స్వభూ ప్రసాద్, దాసి సీతారామరాజు, బోలెం రామా రావు, అడపా రాంబాబు, పీవీ.మాధవేంద్ర రావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్.జి.ఏ. భాషా, టి.సాంబ శివరావు, ఏఎల్ఆర్ కె.ప్రసాదీ, జలంధర్ కుమార్, ఉప్పల సాంబశివరావు పాల్గొన్నారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ముమ్మనేని నానికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వార్డు సభ్యులు అంబటి భువనేశ్వరరావు, బళ్ళా వాసు, మిత్ర బృందం వేముల హరి కృష్ణ, మోర్ల శివ, బుల్లా కిషోర్, జన్ను నాంచారయ్య, వివిధవర్గాల ప్రముకులు, ప్రజలు పెద్దఎత్తున పూల మాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు పేద విద్యార్థులకు నాని రూ.5 వేలు చొప్పున సాయంగా అందచేశారు. నూతనంగా పెదకళ్లేపల్లి లయన్స్ క్లబ్ శాఖను ఏర్పాటుచేశారు. అధ్యక్షునిగా గొర్రెపాటి రమేష్ చంద్ర ఎన్నికకాగా, ఆయనచేత ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా గవర్నర్ ప్రకటించారు.

విశాలాంధ్ర

కృష్ణాజిల్లాలో ఐసీఐసీఐ బ్యాంక్ శాఖ ప్రారంభం

విశాలాంధ్ర - విజయవాడ : ఐసీఐసీఐ బ్యాంక్ కృష్ణా జిల్లాలోని కానూరులో (విజయవాడ వద్ద) 100 ఫీట్ రోడ్డులో కొత్త శాఖ ఏర్పాటు చేసింది. జిల్లాలో 18వదైన ఈ శాఖలో ఏటీఎం కూడా ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ జబీర్ ఈ శాఖను ప్రారంభించారు. సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్స్, రికరింగ్ డిపాజిట్స్ మరియు గృహ, వ్యక్తిగత, వాహన, వ్యాపార, విద్యా రుణాలు, రెమిటెన్సులు మరియు కార్డ్ సర్వీసులతో పాటు సమగ్రమైన అకౌంట్స్, డిపాజిట్స్ సేవలను కూడా ఈ శాఖ అందిస్తుంది. ఇది సోమవారం నుంచి శుక్రవారం వరకు, అలాగే నెలలో మొదటి, మూడో, అయిదో శనివారాల్లో ఉదయం 9.30 గం.ల నుంచి సాయంత్రం 3 గం.ల వరకు పని చేస్తుంది. ఈ బ్రాంచీలో ట్యాబ్ బ్యాంకింగ్ సదుపాయం కూడా ఉంటుంది. కస్టమర్ల ప్రాంగణంలోనే ట్యాబ్లెట్ డివైజ్ ద్వారా బ్యాంకు ఉద్యోగి దాదాపు 100 సర్వీసులను అందించేందుకు ఇది ఉపయోగపడుతుంది. అకౌంట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు తెరవడం సహా, చెక్ బుక్ కోసం దరఖాస్తు చేసుకోవడం, ఈ-స్టేట్‌మెంట్స్ జనరేషన్, చిరునామా మార్పు మొదలైన సేవలు వీటిలో ఉంటాయి. ఈ బ్యాంక్‌నకు ఆంధ్రప్రదేశ్‌లో 260 పైగా శాఖలు, 400 పైగా ఏటీఎంలు, క్యాష్ రీసైక్లింగ్ మెషిన్ల నెట్‌వర్క్ ఉంది.

అధిక రసాయన ఎరువులను తగ్గించాలి

- సమన్వయకర్త డాక్టర్ సుధారాణి

విశాలాంధ్ర - ఘంటసాల : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ప్రాంగణంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, విజయవాడ సంయుక్తంగా వరి మినుము పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై 2 రోజుల శిక్షణ నిర్వహించారు.. సమన్వయ కర్త డా సుధా రాణి మాట్లాడుతూ పంటల సాగులో అధిక మోతాదులో రసాయనాలు వినియోగిస్తున్నారని, సాగు ఖర్చు అధికంగా మారి నికర ఆదాయం తగ్గుతుందని, రసాయనేతర పద్ధతులు అవలంబించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలని తెలియచేశారు. కృత్రిమ మేధస్సు ను వ్యవసాయ రంగంలో వినియోగించుకుని రైతులు ముందుకు నడవాలని, డ్రోన్ తో పిచికారీ చేసుకోవాలని, రిమోట్ సెన్సింగ్ వంటి నూతన విజ్ఞానాన్ని గురించి రైతులకు తెలియచేశారు. వరిలో చేపట్టాల్సిన ఎరువులు, కలుపు యాజమాన్యం పై సస్యపోషణ శాస్త్రవేత్త వెంకటలక్ష్మి వివరించారు. వరిలో ఆశించే చీడ పీడల యాజమాన్య పద్ధతుల గురించి, చేపట్టాల్సిన మెళకువలను సస్యరక్షణ శాస్త్రవేత్త రేవతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ మనోజ్ గోస్వామి, సస్యరక్షణ అధికారి చౌదరి, మొవ్వ ఎడిఎ శ్యామల, సహాయ సస్యరక్షణ అధికారి ప్రేమ రంజిత మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు : కాగిత

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రతి ఎకరాకు పంట కాలువల ద్వారా సాగునీరు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పెదపారుపూడి సాగునీటి సంఘం అధ్యక్షుడు కాగిత లక్ష్మీనారాయణ అన్నారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు కళ్ళల్లో పన్నీరు చూడాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకుని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో మండలంలో సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా పైనుంచి వచ్చే నీరు ప్రతి ఎకరాకు అందే విధంగా పంట కాలవలతో సహా పిల్ల కాలువలో పూడిక తీయించామన్నారు. ఈ విషయమై పెదపారుపూడి రైతులను వివరణ కోరగా వర్షాకాలంలో అధిక ఎండలు ఉన్నప్పటికీ సాగునీరు సమృద్ధిగా పొలాలలో నిలుస్తున్నాయని రైతులు వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ నిమిత్తం కాగిత చేసినకృషిని రైతులు ఆనందిస్తూ అభినందిస్తున్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర - రొంపిచర్ల : మండలంలోని వి.రెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఆ గ్రామ పెద్దలు పాలిమేర వెంకటరెడ్డి, జిర్రా సాంబశివారెడ్డిలు రూ.17,500లు విలువ చేసే 200 భోజన ప్లేట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.5 వేలు, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ.3 వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, తౌరటి శ్రీనివాసరావు, గ్రామపెద్దలు కసిరెడ్డి వెంకట రామిరెడ్డి, వెంకట కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోలో మంచి ఫలితాలు

- ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోపతి వైద్య విధానంలో మంచి ఫలితాలు వస్తున్నాయని ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ వైద్య విధానం సహజ సురక్షిత వైద్యం అని పేర్కొన్నారు. సోమవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'హోమియో వైద్య విధానం'పై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సహజ సురక్షిత వైద్యంగా హోమియోపతి నేడు ఆదరణ పొందుతుందన్నారు. ఇతర వైద్య విధానాల్లో నయం కాని చాలా దీర్ఘకాలిక వ్యాధులకు హోమియో వైద్య విధానంలో చక్కని పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ప్రకృతిలో లభించే మూలికల నుండి తయారు చేయబడే హోమియో మందుల వలన సైడ్ ఎఫెక్ట్ ఉండవని, మొత్తం మందులు, వైద్యం ఖర్చు కూడా తక్కువ అవుతుందని, డెంగ్యూ, మలేరియా లాంటి అంటు వ్యాధులకు చక్కని పరిష్కారం హోమియోపతి మందులు అని ఆధునిక వైద్యులు నిర్ధారించినట్లు ఆయన చెప్పారు. సర్జరీ కేసులు తప్ప మిగతా అన్ని వ్యాధులకు హోమియో మందులు అద్భుతంగా పని చేస్తున్నాయని ఇతర వైద్య విధానాల వైద్యులు కూడా అంగీకరిస్తున్నారన్నారు. పరిశీలన, అనుభవం, పరిశోధన ద్వారా అభివృద్ధి చెందిన హోమియో వైద్యం సమగ్రమైనది.. సంపూర్ణమైనదన్నారు. హోమియో మందులు శక్తివంతమైనవని, ప్రకృతి సిద్ధమైనవని, దుష్ఫలితాలు కలిగించవని అన్నారు. వ్యాధి మూలకారణాన్ని పరిష్కరించడం ద్వారా రోగులకు లోపల నుండి చికిత్స చేయడం హోమియో విధానమని, హోమియో బాహ్య లక్షణాలను అదుపులో పెట్టటానికి ప్రయత్నించదని, బయటకు కనిపించే లక్షణాలకు మూలహేతు ఏదో వాటి మీద హోమియో మందులు పని చేస్తాయని అన్నారు. ప్రపంచంలో 66 దేశాల్లోని ప్రజలు ఈ వైద్య విధానాన్ని ఆదరిస్తున్నారని, హోమియో వైద్యం ప్రపంచ వైద్య విధానాల్లో రెండవ స్థానంలో ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందన్నారు.. ప్రపంచ వ్యాప్తంగా 200 మిలియన్ల మందికి పైగా హోమియోపతి వైద్య విధానం ఉపయోగిస్తున్నారని, భారతదేశంలో అతిపెద్ద ఔషధ తయారీ వ్యాపారరంగంగా హోమియోపతి ప్రాచుర్యం పొందిందని కొనియాడారు. గొంతు నొప్పి, మైగ్రేన్, చెవి ఇన్ఫెక్షన్లు, జలుబు వంటి తీవ్రమైన రోగాలను..ఉబ్బసం వంటి దీర్ఘకాలిక వ్యాధులను హోమియోపతి వైద్య విధానంలో పరిష్కారం ఉందని ప్రజలు నమ్ముతున్నారన్నారు. హోమియో వైద్యంపై అపోహలు విడనాడాలని, మందులు వేసుకునే ముందు ఒక అరగంట..వేసుకున్న తరువాత ఏమీ తినకుండా, తాగకుండా ఒక అరగంట ఉంటే మందులు బాగా పని చేస్తాయని పేర్కొన్నారు. హోమియో వైద్య విధానంలో గత 30 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్ నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర మాజీ జీఎం గూడవల్లి నాగేశ్వరరావు, జీవన సంధ్య అధ్యక్షులు కృష్ణారావు, అవగాహనసంస్థసభ్యులుచలమారెడ్డిలు ప్రసంగించారు.

రూ.1.49 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రూ.1.49 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేయుటకు శంకుస్థాపన చేశామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 42, 43 డివిజన్లలోని విద్యానగర్, వికాస్‌నగర్‌లలో సీసీ రోడ్లు, హాట్ మిక్స్ బీటీ రోడ్లు నిర్మించుటకు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి మేయర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు పార్టీ లకతీతంగా ప్రాధాన్యత్రక్రమంలో నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేశా మన్నారు. గుంటూరు నగరం అమరావతి రాజధానిలో భాగంగా ఉన్నందున గుంటూరు నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా నగరాభి వృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియచేశారు. పశ్చిమ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామని, స్థానిక కార్పొరేటర్ల అభిప్రాయాల మేరకు, వారు ప్రతిపాదించిన ప్రాంతాలలో ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలు ముద్దు... డబ్బా పాలు వద్దు

విశాలాంధ్ర - దుర్గి : తల్లి పాలు ముద్దు, డబ్బా పాలు వద్దు అని దుర్గి పీహెచ్‌సీ సూపర్‌వైజర్ పీఏఎల్ నారాయణమ్మ అన్నారు. సోమవారం జంగాలకాలనీలో భీమా లీలా అంగన్‌వాడీ వర్కర్ సెంటర్‌లో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఆగస్టు 1 నుంచి 7 వరకు జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే సోమవారం దుర్గి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ పీఏఎల్ నారాయణమ్మ గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అవగాహనా కార్యక్రమం చేపట్టారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని ఆమె అన్నారు. శిశువుకు ముర్రుపాలు అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. శిశువు పుట్టిన గంటలోపే తల్లి ముర్రుపాలను తాగించాలని అన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ ఎం.గాయత్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ భీమాలీలా, ఏఎన్‌ఎంలు ఎం.విజయలక్ష్మి, ఆశా వర్కర్స్ మాచర్ల మేరీ, విజయశ్రీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

ఒక రోజు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-పెదకూరపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్.సోమయాజులు అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి.సత్యనారాయణ మాట్లాడుతూ ఏపీఓఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ-ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం గౌరవ డైరెక్టర్ ఆదేశానుసారం పెదకూరపాడు మండలంలోని అడ్మిషన్ డ్రైవ్ 2025-26 విద్యా సంవత్సరానికి మండల స్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ కారణాల చేత చదువు మధ్యలో మానివేసిన వారి కోసం, ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి చదువుకునే అవకాశం లేని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ స్కూల్ విధానం-దూర విద్యా విధానం ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువును కొనసాగించటానికి ఇది సువర్ణ అవకాశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ కె.శరత్ బాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణ, ఎం.శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో డిజిటల్ పేమెంట్లపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్‌యూ సీఎల్ఆర్(కాంట్రాక్టు) మహిళా సిబ్బంది కోసం ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ టీం సోమవారం డిజిటల్ పేమెంట్ల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో సామాన్య మహిళలకు సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ హక్కుల ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పూర్వ విద్యార్థుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని ఒక ప్రకటనలో తెలిపారు. ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా మహిళల సామర్థ్యాన్ని పెంపొందించడం వలన మహిళలు దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ముఖ్యంగా డిజిటల్ పేమెంట్లు మహిళా సిబ్బందికి ఆధునిక కార్యాలయ పరిసరాల్లో, సోషల్ మీడియా వాడుకలో, ఆన్‌లైన్ సేవల వినియోగంలో, డిజిటల్ భద్రత కాపాడుకోవడం ఎంతో అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్, అసోసియేట్ డీన్ డాక్టర్ రూత్‌రమ్య, పూర్వ విద్యార్థుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని, ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్‌కో-కన్వీనర్ ఎన్.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తాడేపల్లి : ఈ నెల 10వ తేదీన తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని అమరావతి ఐకాన్‌లో మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం, అమరావతి ఐకాన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి జరిగే చిత్ర లేఖనం పోటీలను జయప్రదం చేయాలని వక్తలు కోరారు. ఆ మేరకు సోమ వారం ఐకాన్ క్లబ్ హౌస్ కింది భాగంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ మూడు విభాగాలుగా పోటీలు జరుగు తాయని, 3, 4, 5 తరగతుల పిల్లలకు సబ్ జూనియర్స్ విభాగంలో మీకు నచ్చిన ప్రకృతి అంశం మీద, 6, 7 తరగతులు జూనియర్స్, జాతీయ క్రీడలు అంశం మీద 8, 9, 10 తరగతులు సీనియర్స్, యుద్ధము-శాంతి అంశం మీద చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పిల్లల్లో సృజనాత్మకత శక్తి పెరగటానికి, భావిభారత పౌరులుగా సమాజంలో వారు అభివృద్ధి చెందటానికి చిత్రలేఖనం పోటీలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం, అమరావతి ఐకాన్ ప్రతినిధులు జీవీఆర్ మోహన్ రావు, ఎం.మనోహర్ రెడ్డి, క్షితిజ, ముఖేష్, జి.సుబ్బారెడ్డి, టి.నాగేశ్వరరావు, ఆర్.నాగరాజు, బిట్రా రామారావు తదితరులు పాల్గొన్నారు.